



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 25 నవంబర్ 2025

పేజీలు 8


# శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకల నిర్వహణలో అధికారులు సక్సెస్




**పుట్టపర్తి మేజర్ న్యూస్: -** శ్రీ సత్య సాయి శతజయంతి వేడుకలు నిర్వహణలో జిల్లాస్థాయి అధికారులు సక్సెస్ అయ్యారు. బాబా శత జయంతి వేడుకలకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ తో పాటు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి లు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తో పాటు పలు రాష్ట్రాలకు చెందిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రిలతో పాటు పలువురు గవర్నర్లు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, విదేశీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దేశంలోని కొన్ని రాష్ట్రాలకు చెందిన ప్రముఖులతోపాటు విదేశీయులు పెద్ద ఎత్తున వేడుకలలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సత్య సాయి బాబా శతజయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడంతో జిల్లాస్థాయి అధికారులు శతజయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించడానికి నెలరోజుల నుంచి పక్కా ప్రణాళికతో పనులు చేపట్టారు. పుట్టపర్తి పట్టణంలోని పలు ప్రాంతాలలో రహదారుల పునరుద్ధరణతో పాటు అవసరమైన చోట్ల గుంతలను పూడ్చి రహదారులకు ఇరువైపుల ముళ్ళ కంపలను తొలగించే పనులు విస్తృతంగా చేపట్టారు. ప్రశాంతి నిలయం కు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శానిటేషన్ పూర్తిస్థాయిలో చేపట్టారు. పుట్టపర్తి మున్సిపల్ అధికారులతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ నుంచి వాహనాలు, కార్మికులను పుట్టపర్తికి తీసుకువచ్చి పట్టణ పరిసర ప్రాంతాలలో ఎక్కడ అపరిశుభ్రత కనిపించకుండా పనులు చేపట్టారు. శ్రీ సత్యసాయి రథోత్సవం సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టి పొడవైన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి రథోత్సవం సాఫీగా జరిగేలా పనులు చేశారు. పుట్టపర్తి పట్టణంతోపాటు పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయాలు కలగకుండా ముందస్తు పనులు చేపట్టారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సూచనల మేరకు వైద్యాధికారులు పుట్టపర్తి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తులకు అవసరమైన సేవలను చేశారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గత 20 రోజుల నుంచి పుట్టపర్తి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి జయంతి కి సంబంధించిన ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు.

2 లో..



విద్యుత్ డి3..

# అవినీతిలో 3డి

**ఎస్టిమేషన్ వేయాలన్నా..**
**ట్రాన్స్ఫార్మర్ బిగించాలన్నా.. ఫోల్ ఎత్తాలన్నా..**
**అన్నిటికీ ఒక్కో రేటు.. అనతి కాలంలోనే అంతులేని అక్రమార్జన..**
**ఒకసారి సస్పెండ్ అయినా.. మారని తీరు..**

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ అనంతపురం బళ్లారి బైపాస్ లో ఉన్న డి3 కార్యాలయంలో ఏఈ గా విధులను నిర్వర్తిస్తున్న ఆ అధికారి అవినీతిలో మాత్రం 3డీ చూపుతున్నారని బాధితులు వాపోతున్నారు. ఈయన ఏమి చేయాలన్న ఒక్కో దానికి ఒక్కో రేటు ఫిక్స్ చేసేసారని బోగొట్ట. ఎస్టిమేషన్ వేయాలన్నా... ట్రాన్స్ఫార్మర్ బిగించాలన్నా.. చివరికి విద్యుత్ ఫోల్ ఎత్తాలన్నా.. ఆయన చెప్పిన మొత్తం ముట్టజెప్పాల్సిందే. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఐదేళ్ల అనతి కాలంలోనే అంతులేని అక్రమార్జనకు పాల్పడినట్లు కార్యాలయ వర్గాలే కోడై కూస్తున్నాయి. ఇదివరకే సస్పెన్షన్ కు గురైనప్పటికీ ఈ అధికారి తీరులో మాత్రం మార్పు రాకపోవడం గ్రహనీయం. ఇప్పటికైనా.. విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి.. అవినీతిలో ఆరితేరినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న డి 3 కార్యాలయ ఏఈ పై చర్యలు తీసుకుంటారా..?



**అనంతపురం మేజర్ న్యూస్**

శాంతిభద్రతల సంరక్షణే ప్రభుత్వ పనితీరుకి ప్రామాణికంగా భావించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వం వహిస్తున్న కూటమి ప్రభుత్వంలో అనంత నగరంలో ఇటీవల చోటు చేసుకున్న కొన్ని సంఘటనలు తీవ్ర ఆక్షేపనీయం. వైసిపి నాయకులుగా చెప్పుకుంటున్న కొందరు దాడులకు పాల్పడడం.. సాయి నగర్ మూడవ క్రాస్ లోని శ్రీనివాస హాస్పిటల్ పై దౌర్జన్య కాండకు తెగబడటం పట్ల నగర ప్రజలు భయకంపితులయ్యారు. అసలు ఇది అనంత నగరమా.. లేక ఆటవిక సమాజమా.. అన్న రీతిలో క్షణాల్లో ఆస్పత్రి ధ్వంసం చేసేశారు. ఈ దౌర్జన్యకాండ రాష్ట్రవ్యాప్త సంచలనానికి కారణమైంది.

- శ్రీనివాస హాస్పిటల్ పై దాడి.. వైసిపి నేతల వ్యవహార శైలిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే దగ్గుపాటి...
- సత్యనారాయణ రెడ్డి.. ఇతర అరాచక శక్తుల పీచమణచాలి..
- జిల్లా ఎస్పీ స్పందనలో టిడిపి నేతల ఫిర్యాదు...
- సత్యనారాయణ రెడ్డి అతని అనుచరులను అరెస్ట్ చేసిన పోలీసులు.. రిమాండ్‌కు తరలింపు

**రూ. మూడు కోట్ల ఆస్తి నష్టానికి బాధ్యతెవ్వరిది.?**

**పోలీసుల నిర్లక్ష్యంపై బాధితుల ఆగ్రహం...**



దౌర్జన్యకాండ కు మూల్యం తప్పదు.. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ హెచ్చరిక..

# దౌర్జన్యకాండకు మూల్యం తప్పదు

అనంతపురం నగరంలో గత కొన్ని రోజులుగా వైసిపి నాయకులు చేస్తున్న దాడుల మీద అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్రంగా స్పందించారు. వైసిపి నాయకులు ఇంకా జగన్ జమానాల్లోనే ఉన్నాం అనుకుంటున్నారని వారు ఒకసారి వాస్తవ పరిస్థితి గమనించాలని హెచ్చరించారు. ఆదివారం నగరంలోని సాయి నగర్ శ్రీనివాస ఆసుపత్రి పై మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అనుచరుడు సత్యనారాయణ రెడ్డి దాడికి పాల్పడ్డారన్నారు. ఇక్కడ ఒక మహిళ అని కూడా చూడకుండా దాడి చేసి కోట్ల రూపాయల మేర ఆసుపత్రిలో నష్టం కలిగించారని మండిపడ్డారు. ఇలాంటి వాటి పట్ల కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, మూల్యం తప్పదని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. వారం రోజుల క్రితం సాకే చంద్ర అనుచరుడు మహేష్ ఒక ఎస్టీ మహిళపై దారుణంగా దాడి చేశాడు అన్నారు. మూడు రోజుల క్రితం మూడవ డివిజన్లో వైసిపి నేత కృష్ణమూర్తి టిడిపి బూత్ కన్వీనర్ గోపాల్ పై దాడి చేశారని మండిపడ్డారు. ఇలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**రూ. మూడు కోట్ల ఆస్తి నష్టానికి బాధ్యతెవ్వరిది...**
**పోలీసుల నిర్లక్ష్యంపై బాధితుల ఆగ్రహం...**

గతంలోనే శ్రీనివాస హాస్పిటల్ పై సత్యనారాయణ రెడ్డి దాడికి పాల్పడే యత్నంలో టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశామని.. గత 15 రోజుల క్రితం కేసు సైతం నమోదయింది. బుధవారం సత్యనారాయణ రెడ్డి తన ఇంటి వద్ద మారునాయుధాలు దింపాడని, ఆస్పత్రి పై దాడికి పాల్పడే అవకాశం ఉందని సంబంధిత పోలీసులకు తెలిపిన భద్రత కల్పించలేదు. రూ. 3 కోట్ల ఆస్తి నష్టానికి బాధ్యతెవ్వరిదని ప్రశ్నిస్తూనే.. పోలీసుల నిర్లక్ష్యంపై బాధితులు శ్రీలత రెడ్డి, రఘు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**శ్రీనివాస హాస్పిటల్ పై దాడి జిల్లా ఎస్పీకి టిడిపి నాయకుల ఫిర్యాదు..**

అనంతపురం నగరంలోని సాయి నగర్ లో శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పై వైసీపీ నాయకులు దాడి చేయడం మీద అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీని కలిసి ఈ దాడి జరిగిన తీరును వివరించారు. సాయి నగర్ లో మూడు రోజుల్లో ప్రారంభం కానున్న శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై వైఎస్ఆర్సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ అనుచరులు దాడికి పాల్పడ్డారన్నారు. దాదాపు 30 మంది రౌడీలతో కలిసి దాడి చేసి.. హాస్పిటల్ ఫర్నిచర్, అద్దాలు, లిఫ్ట్, ఐసీయూ యంత్రాలు, అత్యంత విలువైన వైద్య పరికరాలు వంటి ముఖ్యమైన యంత్రాలను ధ్వంసం చేశారన్నారు. ఈ ఘటనలో దాదాపు రూ. 3 కోట్ల మేర నష్టం కలిగించారని ఎస్పీ జగదీష్ కు వివరించారు. ఈ దాడిలో వైఎస్ఆర్సీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దరెడ్డి అనుచరుడు సత్యనారాయణ రెడ్డి, రమణారెడ్డి, సాయినాథ్ రెడ్డి, మరికొందరు రౌడీ మూకలు ఇందులో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. వీరి చర్యల వలన అనంతపురం నగరంలో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని,

02

## వాహనాల వేలం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న 29 వాహనాలను వేలం పాటలు ఉంచగా 26 వాహనాలు వేలంలో వేలం పాట కొనుగోలు చేసినట్లు ఎస్సై మునీర్ అహ్మద్ తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ పుట్టపర్తి ఎక్సైజ్ సూపర్డెంట్ ఆదేశాల మేరకు వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను సోమవారం వేలంపాట వేసినట్లు పేర్కొన్నారు. ఈ వేలం పాటలో 29 వాహనాలు గాను 26 వాహనాలు వేలం వేశామని వాటి ద్వారా రూ. 7,89,000 తో పాటు జీఎస్టీ రూ.1, 42,020 కలిపి మొత్తం రూ.9,31,020 లక్షల ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. ఆదాయాన్ని ప్రభుత్వ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో మేనేజ్మెంట్ సీట్ల భర్తీ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం శ్రీ కృష్ణదేవరాయ ఉద్యాన కళాశాలలో నాలుగు సంవత్సరముల బి. ఎ స్సి (హానర్స్ ) హార్టికల్చర్ కోర్సులో కొన్ని మాత్రమే మేనేజ్మెంట్ సీట్లు ఉన్నాయని కళాశాల ప్రతినిధులు తెలిపారు. వీటిని కన్వీనర్ ఫీజుతోనే ఇస్తున్నామని, కావున ఆసక్తి ఉన్న ఈఏపిసెట్ లేదా హార్టిసెట్ ర్యాంకు సాధించిన అభ్యర్థులు ఈనెల 12వ తేదీలోపు కళాశాలకు వచ్చి సంప్రదించాలని, ఇతర వివరాలకు 8919657158,०91 99598 17176 , 7569269072 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## జనసేన కార్యకర్త కుటుంబానికి చేయూత..

**రూ 5 లక్షల ప్రమాద బీమా చెక్ అందజేసిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా ఛైర్మన్ టి సి వరుణ్, భవాని రవికుమార్, పొదిలి బాబురావు**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అనంతపురం నారాయణపురం పంచాయతీకి చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్త ఓబులశెట్టి పవన్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. క్రియాశీలక కార్యకర్తకు అండగా నిలవాలన్న సంకల్పంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రూ. ఐదు లక్షల పరిహార బీమా చెక్ ను సోమవారం జనసేన రాంనగర్ కార్యాలయంలో అహుడా చైర్మన్ టి సి వరుణ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భవాని రవికుమార్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపత్కాలంలో ఉన్న కార్యకర్త కుటుంబానికి అండగా నిలవాలన్న సంకల్పంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పరిహారం అందించడం ఎంతో ఆ కుటుంబానికి ఊరట కలిగిస్తుందన్నారు. ఓబుల శెట్టి పవన్ కుమార్ మృతి ఆ కుటుంబానికి మాత్రమే కాదు జనసేన కుటుంబానికి కూడా తీరని లోటని వరుణ్ అన్నారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మీకు ఎల్లవేళలా పార్టీ అండగా నిలుస్తుందని మృతుని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నగర కార్యదర్శులు లాల్ స్వామి, వల్లంశెట్టి వెంకటరమణ, వీరమహిళ అనసూయ పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకల నిర్వహణలో అధికారులు సక్సెస్

▸▸ మొదటి పేజీ తరువాయి

పట్టణ పరిధిలోని చిత్రావతి పరివాహక ప్రాంతంలో శ్రీ సత్య సాయి పార్కు ను దాతల సహకారంతో నిర్మించి ప్రజల మన్నలలు పొందారు. శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తో పాటు ఎస్పీ సతీష్ కుమార్ లు ఒక టీం గా ఏర్పడి ద్విచక్ర వాహనంలో పర్యటిస్తూ అభివృద్ధి పనులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టడంలో విజయవంతమయ్యారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ గత నెలరోజుల నుంచి శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలకు సంబంధించి తరచూ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేయాలని ఆదేశిస్తూ వచ్చారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తో పాటు అనంతపురం రేంజ్ డీఐజీ పోలీసు శాఖ తరపున విధులు నిర్వహించడంలో సఫలీకృతం అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని రాష్ట్రాల నుంచి దాదాపు 6000 మంది పోలీసులను పుట్టపర్తికి తరలించారు. పలువురు ఎస్పీలతోపాటు పెద్ద సంఖ్యలో డిఎస్పీలు, సిఐ లు, ఎస్సైలను సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి తెచ్చి బందోబస్తు నిర్వహించడంలో విజయవంతం అయ్యారు. పెద్ద ఎత్తున వివిఐపీలు రావడంతో పాటు లక్షలాది మంది శ్రీ సత్య సాయి భక్తులు వచ్చినప్పటికీ ఎక్కడ ఇబ్బందులు కలగకుండా బందోబస్తు నిర్వహించారు. శ్రీ సత్య సాయి రథోత్సవం తో పాటు ప్రధానమంత్రి పర్యటన సమయంలో భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేశారు. ఈ సందర్భంలో పోలీస్ శాఖ భక్తులతో మర్యాదగా ప్రవర్తిస్తూ వేడుకల విజయవంతానికి సహకరించారు. శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలకు లక్షల సంఖ్యలో భక్తులు విచ్చేయగా శ్రీ సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో పలుచోట్ల భోజన సౌకర్యం ఏర్పాటుచేసి భక్తులకు ఆకలి బాధలు లేకుండా చేయడంలో ట్రస్ట్ వర్గాలు విజయవంతమయ్యారు.

# శతజయంతి ఉత్సవాలు విజయవంతం

## జిల్లా అధికారులు సక్సెస్ మీట్ నిర్వహణ



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో విజయవంతం చేయడంలో జిల్లా యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం సంయుక్తంగా అన్ని శాఖల సమన్వయంతో అద్భుతంగా పనిచేసిందని, శ్రీ సత్యసాయి ట్రస్ట్ తో పూర్తిగా సమన్వయం చేసుకున్నామని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి స్థానిక సాయి ఆరామంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన నేపథ్యంలో జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సంయుక్త అధ్యక్షతన సక్సెస్ మీట్ నిర్వహించారు. భారీ స్థాయిలో జరిగిన శతజయంతి కార్యక్రమాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా సౌకర్యాలు, స్వచ్ఛత, వైద్య సేవలు తదితర విభాగాలలో అధికారుల పనితీరును, చేసిన కృషిని అభినందించారు.

**సమన్వయంతోనే ఈ ఘనోత్సవం సాధ్యమైంది.. కలెక్టర్:-**

శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాలు రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందేలా ప్రతి శాఖ సమన్వయంతో అద్భుతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది ప్రతిభను ప్రదర్శించారన్నారు. అధికారులందరూ సమన్వయంతో విజయవంతం చేసినందుకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంగా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు.

**5 వేల మందితో భద్రతా ఏర్పాట్లు అత్యుత్తమం.** ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ “లక్షలాది మంది భక్తులు పాల్గొన్న సందర్భంలో ఎటువంటి అంతరాయం లేకుండా సమగ్ర భద్రతా చర్యలు విజయవంతమయ్యాయనీ, 5 వేల మంది పోలీసులతో పోలీసు విభాగం పూర్తిస్థాయి కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహించిందని, విధుల నిర్వహణలో పాల్గొన్న ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి, సహకరించిన జిల్లా కలెక్టర్, జేసి, వివిధ శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. జాయింట్ కలెక్టరు మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగంలోని అధికారులందరూ ఒక మంచి అవగాహనతో సమన్వయంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలను విజయవంతానికి కృషి చేశారని తెలిపారు. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన అధికారులందరినీ ఈ సందర్భంగా అభినందించారు. ఇక్కడ పనిచేయడం ఒక అదృష్టంగా భావిస్తున్నామని, జిల్లా స్థాయి అధికారులు అందరూ పాల్గొని ఉల్లాసంగా గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ అనుభవాలను సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, మహేష్, ఆనందకుమార్, డిఎఫ్ఓ చక్రపాణి, డిఆర్డిఏ పీడి నరసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నలకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబిక లక్ష్మినారాయణ**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని రైతాన్నలకు లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం సోమవారం అనంతపురంఅర్బన్‌లోని ఎ.నారాయణపురం,రూరల్ మండలం ఆలమూరు గ్రామపంచాయతీలో మండల వ్యవసాయాధికారి వెంకటకుమర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నారాయణపురము జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మినారాయణలు పాల్గొని..ఇంటింటికి వెళ్లి రైతులతో ఏ పంటలు సాగు చేశారు.. ఏ దిగుబడి వచ్చింది... పంటల సాగులో సమస్యలు ఏవైనా ఉన్నాయా ? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని..పరిష్కారించడానికే రైతాన్న మీకోసం కార్యక్రమం ప్రవేశపెట్టారని తెలిపారు. ఆలమూరు గ్రామ పంచాయతీలో నిర్వహించిన రైతాన్న మీ కోసం కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మన్ నెట్టం వేంకటేష్, సర్పంచ్ఛ ఆలమూరు సూరి, వ్యవసాయాధికారులు ఇంటింటికి వెళ్లి.. రైతాన్న మీ కోసం నిర్వహించి..రైతులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రజలు, రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# దౌర్జన్యకాండకు మూల్యం తప్పదు..

▸▸ మొదటి పేజీ తరువాయి

శాంతి భద్రతలు కూడా దెబ్బతినే పరిస్థితి వస్తుందని అన్నారు. వెంటనే ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై ఇప్పటికే కేసులు నమోదు చేశామని.. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి నాయకులు కాయగూరల శ్రీధర్, గోపాల్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.






## సత్యనారాయణ రెడ్డి, అనుచరులను అరెస్టు చేసిన టూ టౌన్ పోలీసులు.. రిమాండ్ కు తరలింపు..

అనంతపురం సాయి నగర్ మూడవ క్రాస్ శ్రీనివాస మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పై దాడి చేసిన ఘటనలో అడ్వకేట్ మొగలి సత్యనారాయణ రెడ్డి, అతని అనుచరులు ఆరు మందిని పోలీసులు ప్రసన్నయపల్లి రైల్వే స్టేషన్ వద్ద అరెస్ట్ చేశారు. సోమవారం వారిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహనే లక్ష్యం

**ఉరవకొండ మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు**

ఉరవకొండ, మేజర్ న్యూస్ శాస్త్రీయ వ్యవసాయం తోనే రైతుకు అన్ని రకాల గిట్టుబాటు అవుతుందని, శాస్త్రీయ వ్యవసాయంలో పంచ సూత్రాలు అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం రైతన్నా – మీకోసం అనే వినూత్న కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని ఏవో రామకృష్ణుడు తెలిపారు. సోమవారం మండల వ్యాప్తంగా రైతన్నా – మీకోసం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వెలిగొండలో రైతన్నా – మీకోసం కార్యక్రమాన్ని ఏవో రామకృష్ణుడు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఇంటింటికి రైతన్నా – మీకోసం పోస్టర్లను రైతు సేవా కేంద్రం సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. ఇందులో భాగంగా వ్యవసాయంలో పంచ సూత్రాలు అమలుతో రైతులకు చేకూరే మేలు పై రైతు కుటుంబాల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించారు. . ఏపీ ఏఐఎంఎస్ యాప్ లో ప్రతి ఒక్క రైతు కుటుంబాన్ని సందర్శించిన వివరాలను నమోదు చేశారు. ఏపీ ఏఐఎంఎస్



యాప్ ను రైతుల ఫోన్లో ఇన్స్టాల్ చేసి, యాప్ నుంచి రైతుకు చేకూరే ప్రయోజనాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది షఫీ, వీఆర్వో చంద్రకళ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సోము, తెదేపా నాయకులు గురు రాజ్, ధనుంజయ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో పంచ సూత్రాల ప్రయోజనాలపై అవగాహన

**పాల్తూరులో రైతన్నా - మీకోసం ఇంటింటి అవగాహన కార్యక్రమం**



విడపనకల్, మేజర్ న్యూస్ : ఆధునిక వ్యవసాయంలో సాంకేతిక విధానాన్ని అనుసరించాలని, రైతులు శాస్త్రీయ వ్యవసాయంలో పంచ సూత్రాలు అనుసరిస్తే లాభసాటి వ్యవసాయం సాకారం అవుతుందని ఏవో హెచ్. పెన్నయ్య తెలిపారు. సోమవారం మండలంలోని పాల్తూరులో నిర్వహించిన రైతన్నా – మీకోసం కార్యక్రమంలో భాగంగా రైతు కుటుంబాలకు పంచ సూత్రాల అమలుపై ఏవో హెచ్. పెన్నయ్య అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిని సందర్శించి రైతులు ఏ పంటలు వేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం కావాలని వారిని అడిగి తెలుసుకున్నారు. పంటల సాగులో పురుగు మందుల వినియోగం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఆధునిక పద్ధతులు ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికి వెళ్లి విస్తృత అవగాహన కల్పించారు. రైతు కుటుంబాల వివరాలను ఏపీ ఏఐఎంఎస్ యాప్ లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది మెర్సీ, కుల్లాయి నాయక్, పశుసంవర్ధక సిబ్బంది రుషింద్ర, సుమలత, మాజీ ఎంపీటీసీ కుమారస్వామి, రైతులు బాలకృష్ణ, గౌరీష్, నాగరాజుగౌడ్, రామన్న గౌడ్, చంద్ర గౌడ్, ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ చాటినవిద్యార్థులు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జాతీయ స్థాయి పోటీలను కర్ణాటక రాష్ట్రంలో తుమకూరు పట్టణంలో జరపడమైనది. అందులో భాగంగా అనంతపూర్ జిల్లా గుంతకల్లు మాంటిసోరి స్కూల్లో కరాటే మాస్టర్ అయినటువంటి తలారి మల్లికార్జున తన విద్యార్థులను ఆ పోటీలో పాల్గొనించి ఘన విజయం సాధించడం అయినది. వెయిట్ కేటగిరి అండర్ 30 కేజీస్లో నాలుగవ తరగతి ఇషాన్ అనే విద్యార్థి ఫైట్ లో మొదటి స్థానం, కటలో రెండో స్థానం లో ఘన విజయం సాధించాడు. వెయిట్ కేటగిరి అండర్ 35 కేజీస్లో నాలుగవ తరగతి తారక్ అనే విద్యార్థి ఫైట్ లో మొదటి స్థానం, కటలో రెండో స్థానం లో ఘన విజయం సాధించాడు. వెయిట్ కేటగిరి అండర్ 40 కేజీస్లో మూడవ తరగతి లక్షిత్ అనే విద్యార్థి ఫైట్ లో మొదటి స్థానం, కటలో రెండో స్థానం లో ఘన విజయం సాధించాడు. వెయిట్ కేటగిరి అండర్ 50 కేజీస్లో ఏడవ తరగతి హర్షిత్ రెడ్డి అనే విద్యార్థి ఫైట్ లో మూడవ స్థానం, కటలో ఫైట్ లో మూడవ స్థానంలో ఘన విజయం సాధించడం జరిగింది. మాంటిస్సోరి స్కూల్ యాజమాన్యులైన పువ్వాడి శ్రీనివాసులు, నాగర్జున, బండారు అనిల్, వంశి కుమార్ లు విజయం సాధించిన పిల్లలను సత్కరించడం జరిగింది.

## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ పై శిక్షణ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్ర కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ డాక్టర్ విఎస్ శ్రీదేవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, డిటి మధుసూదన్ రావు పాల్గొని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎంపీడీవో, నాయకులు, శిక్షణ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో జన శిక్షణ సంస్థ వారు 20మంది మహిళలకు టైలరింగ్ లో మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి, వారికి సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సిడిపిఓ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన మహిళలందరూ మూడు నెలల్లో కుట్టు మిషన్లు ద్వారా టైలరింగ్ నేర్చుకొని సర్టిఫికెట్లను తీసుకోవాలన్నారు.టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ మూడు నెలలు పాటు శ్రద్ధగా కుట్టు శిక్షణలో (టైలరింగ్) నేర్చుకోవాలన్నారు. వీలైతే మన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో సబ్సిడీతో కుట్టు మిషన్ లను అందజేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సమైక్య లీడర్ భాగ్యమ్మ, జనసేన శిక్షణ సభ్యులు ప్రోగ్రాం ఆఫీసర్ అబ్దుల్ రషీద్, కంప్యూటర్ ఆపరేటర్ సి. ఉపేంద్ర, నాయకులు ఎన్ తిప్పేస్వామి, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళల పాల్గొన్నారు

## ఆవులన్న గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో పయ్యావుల శ్రీనివాసులు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుల ఆదేశాల మేరకు సర్పంచ్ రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో మ్యాగ్నస్ మల్టీపర్పస్ స్పెషల్ హాస్పిటల్ అనంతపురం వారు పాల్గొని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అవులన్న ప్రాథమికోన్నత పాఠశాల నందు ఉదయం నుండి మ్యాగ్నస్ సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు రితీష్, డాక్టర్ లిఖిత, వైద్య సిబ్బంది పాల్గొని నూరు మంది వరకు వైద్య పరీక్షలు నిర్వహించారు వారికి బిపి, షుగర్, ఈసీజీ తదితరులు టెస్టులను చేసి అనారోగ్యంతో ఉన్నవారికి మందులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రి స్వామి, సుబ్బయ్య, బాబు, మనోహర్, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక మంత్రిని కలిసిన తెదేపా నాయకులు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : నియోజకవర్గానికి చెందిన తెదేపా నాయకులు ఉరవకొండ మండల పార్టీ కన్వీనర్ ఎన్ విజయ భాస్కర్, ఇంద్రావతి మాజీ సర్పంచ్ ఎర్రగుంట్ల వెంకటేశులు, విడపనకల్ మండల పార్టీ నాయకులు కొత్తకోట సర్పంచ్ తిమ్మరాజు, హనుమంతు, టెంటు రామాంజనేయులు సోమవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసిన తెదేపా నాయకులు మంత్రితో నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. నాయకులు గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి కేశవ్ వారికి సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, ముందస్తు ప్రణాళికతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆకాంక్షించారు.



## పిల్లలు లేని అంగన్వాడి కేంద్రం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : కనేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బొమ్మనహాల్ మండలం కందేపల్లి అంగన్వాడి కేంద్రంలో దాదాపు 25 పిల్లలు హాజరు పట్టికలో ఉన్నారు. అయితే సోమవారం అంగనవాడి కేంద్రంలో కేవలం ఏడు మంది పిల్లలు మాత్రమే హాజరయ్యారు. రెండు రోజులు అంగన్వాడి కార్యకర్త సెలవుల్లో వెళ్ళిపోయారు. అంగనవాడి ఆయా ఈ కేంద్రాన్ని నడుపుతున్నారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదు. సోమవారం ఉడికిన కోడి గుడ్డు ఇవ్వాల్సిండగా గుడ్డు వాసనే కనిపించలేదు. కేంద్రాలను తనిఖీ చేయవలసిన అధికారులు సెంటర్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కేంద్రాల్లో సక్రమంగా నడిపేటట్లు, మెనూ పాటించేటట్లు చూడవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

## రైతును రాజు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం

**వజ్రకరూరులో రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభం**



వజ్రకరూర్, మేజర్ న్యూస్ మండల కేంద్రం వజ్రకరూర్ లో సోమవారం రైతన్న మీకోసం కార్యక్ర మం వజ్రకరూరు మండల వ్యవసాయ అధికారి మధుకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు సత్యనారాయణ లాంఛనగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి రైతు ఇంటిని సందర్శించి రానున్న 5 సంవత్సరాలలో రైతును రాజుగా చేసేందుకు నిర్ణయించుకున్న లక్ష్యాలను వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది ఇందు, కృప, రైతులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించుకొందాం



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్సీ, డాక్టర్ గేయానంద్ రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, జ్ఞాన భారతి విద్యా సంస్థల చైర్మన్ రమేష్ బాబు డిగ్రీ కళాశాలలో ఏర్పాటు అయిన సమావేశంలో మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆమోదం జరిగిన రోజున దానిని గుర్తు చేసుకొని, బారత రాజ్యాంగ పీటికను చదివి రాజ్యాంగం నిర్మాత అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని స్మరించే కార్యక్రమం, దాన్ని జాతీయ లా డేగా కూడా జరుపుకుంటారన్నారు. రాష్ట్ర ఎన్ జీ ఓ ఉపాధ్యక్షులు జె మాధవ్ మాట్లాడుతూ అన్ని పాఠశాలలో, కాలేజిలలో, ప్రభుత్వం కార్యాలయలలో చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘ గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, జెర్నలిస్ట్ లింగప్రసాద్, ఆంగ్ల అధ్యాపకులు మల్లికార్జున, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, కిరణ్ చౌదరి, నాప, నరసింహులు, విజయ్ కృష్ణ, నగేష్, అంబేద్కర్ సంఘ నాయకులు ఓబుళరాజు, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు చిత్తప్ప,ఇంజనీర్ నారాయణ, వెటర్నరీ మల్లి, రోజ్లీ రాజేష్, మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగరాజు, బాబా, జోసెఫ్ కిశోర్, దొన తిమ్మా తదితరులు పాల్గొని కోరారు.


### పుట్టపర్తి పురపాలక సంఘము

**"ఇ" ప్రోక్యుర్‌మెంట్ టెండర్ నోటీసు**

నెం:75/2025/E1 తేది:24-11-2025

క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుండి టెండర్లు పిలవడమైనది.

| పని పేరు | పనుల సంఖ్య | అంచనా మొత్తము |
|---|---|---|
| సాధారణ నిధులు | 2 నెం. | 21.00లక్షలు |

ఆన్‌లైన్ లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది 25-11-2025 ఉ॥10.30గం॥లకు
ఆన్‌లైన్ లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది: 02-11-2025 సా॥5.00గ॥లకు
బిడ్ తెరిచే తేది : 02-11-2025 సా॥5.30గం॥లకు

తదుపరి వివరములకు: http://tender.apeprocurement.gov.in/ "ఇ" ప్రొక్యూర్ మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా: కమీషనర్, పుట్టపర్తి పురపాలక సంఘము, ఫోన్ నెం: 9515133115

**Note:** *Any addendum/Corrigedum/Bid Clarification/Time Extension shall be issued on the website only. No seperate process Notification shall be issued.*

కమీషనర్,
పుట్టపర్తి మునిసిపాలిటీ

## కదిరి - రాయచోటి కి మరిన్ని అదనపు బస్సులు డిపో మేనేజర్ కు తిప్పాలని వినతి



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** కదిరి నుంచి రాయచోటి కి ప్రతిరోజు అత్యధికంగా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ప్రయాణికులకు అనుగుణంగా మరిన్ని అదనపు సర్వీసులను నడపాలని కోరుతూ సోమవారం కదిరి ఆర్టీసీ డిపో మేనేజర్ మైనుద్దీన్ కు కదిరి డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ రాంప్రసాద్ నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా రాంప్రసాద్ నాయక్ మాట్లాడుతూ కదిరి నుండి రాయచోటి బస్సు సర్వీస్ తక్కువ అవడం వల్ల ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బందరవున్నారు. ఇందులో భాగంగా షెడ్యూల్ ప్రకారం రూట్ తిరిగి ప్రజలకు అందుబాటులో బస్సును నడిపిస్తామని దాదాపుగా 5 నెలల నుంచి కష్టాల పడుతున్నారు. కచ్చితంగా అదనప పశు వులు తిరిగేలా చూస్తామని డిఎం హామీ ఇచ్చినట్లు ఆయన పేరు కొన్నారు. అందులో భాగంగా తాటిమాను గుంట బస్సు సర్వీస్, గాజుల వారి పల్లి తండా, వరకు బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు.

## వందరోజుల ప్రణాళికను సమీక్షించాలి



**తలుపుల, మేజర్ న్యూస్:** మండలం లో యూటీఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా సోమవారం యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి తాహెర్ వలి, సీనియర్ యూటీఎఫ్ నాయకులు హేమ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సంద ర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తాహెర్ వలి మాట్లా డుతూ పదవ తరగతి విద్యార్థులకు ప్రకటించిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఆదివారాలు కూడా తరగతులు నిర్వహించాలని చెప్పడం సమంజసం కాదన్నారు. అందులో మార్పులు చేయాలని, అదే విధంగా కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం టెట్ పరీక్ష పార్లమెంటు సభ్యులు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రద్దు చేసే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలకు అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీ ఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఆజం బాషా, సంతోష్ కుమార్ సీనియర్ నాయకులు మండల నాయకులు మహబూబ్ బాషా, యోగీశ్వర , ఇస్మాయిల్ , తబ్రేజ్, రమణ , మహినూర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ప్రజాపిత బ్రహ్మకుమారి సభ్యులు

**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలలో భాగంగా పుట్టపర్తికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం కు చెందిన ప్రతినిధులు కలిశారు. ఆదివారం సాయంత్రం ప్రశాంతి విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుగు ప్రయాణం సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విశ్వవిద్యాలయం ప్రతినిధులు జయరాం, గోపి, లక్ష్మి, కల్పన తదితరులు కలిశారు. 2018లో జరిగిన శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలు సందర్భంగా శ్రీ సత్య సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రక్కన నిర్మించిన శివలింగాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజస్థాన్ లోని మౌంట్ అబూ ప్రాంతాన్ని ఒకసారి దర్శించాలని వారు ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.



# ప్రభుత్వం రైతులను వెంటనే ఆదుకోవాలి

**బెల్ట్ షాపుల్లో ధరలు పెంచి పేదవాడికి నష్టం**
**ప్రభుత్వం పంట ధర తగ్గించి రైతులకు నష్టం**
**దేవరకొండ బ్లాస్టింగ్ ఆపాలి...**
**పేదవాడు మించిన గొప్ప నాయకుడే లేరు**
**ప్రకృతి నాశనం చేయడానికి ప్రభుత్వ అధికారులు బ్లాస్టింగ్ పర్మిషన్లు ఎక్కడ?**
**అధికారులపై నేషనల్ గ్రీన్ ట్రిబునల్ కు ఫిర్యాదు చేస్తా**
**- మాజీ ఎంపీ తలారి రంగయ్య**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని గ్రీవెన్స్ లో ఆర్డీవో వసంత బాబుకు వినత పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను అష్ట కష్టాలకు గురిచేసిందని, ప్రభుత్వం ప్రకటించిన కనీస ధరలకు కూడా రైతులు పండించిన పంటను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం లేదని మండిపడ్డారు. జిల్లాలో రైతులు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని, కంది, మొక్కజొన్న, అరటి పంటలు పండించిన రైతులు అప్పుల్లో కూరుకుపోయారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఎన్నడు లేని విధంగా రైతులు పండించిన అరటి పంటను నేలపై వేస్తూ రైతులు ఆవేదన వ్యక్తపరిచిన, ప్రభుత్వం స్పందించలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు కొనుగోలు కేంద్రాలు పెట్టి, ప్రభుత్వం ప్రకటించిన ధరలకే గత ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కిసాన్ రైలు ద్వారా రైతులు పండించిన పంటలను, దుబాయ్ కలకత్తా, నగరాలకు రైతులు పండించిన పంటలను ఎగుమతి చేసి రైతులను ఆదుకోవాలని మాజీ ఎంపీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. బ్లాస్టింగ్ పర్మిషన్ ఎక్కడ ఇచ్చారని, అధికారులు ఇచ్చినట్లు చూపించాలన్నారు. అన్ని పర్మిషన్ లో ఉన్నాయని సెట్టూరు తహసిల్దార్ ఈశ్వరమ్మ పత్రిక ప్రకటన చేయడంపై ఆర్డీవో వసంత బాబును పర్మిషన్ల చూపించాలని మాజీ ఎంపీ డిమాండ్ చేశారు. ప్రకృతిని నాశనం చేస్తే సహించేది లేదన్నారు. దేవరకొండ దాదాపుగా 292 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, ఎన్నో సంవత్సరాల నుండి అడవి జంతువులు, ఈ ప్రాంతంలో ఉన్నాయని, దేవరకొండ బ్లాస్టింగ్లు చేస్తే అడవిలో జీవించే జంతువులు గ్రామాలలోకి వస్తాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు హనుమంత రెడ్డి, తాలూకా లీగల్ సెల్ అధ్యక్షులు బిటి రామాంజనేయులు, కన్వీనర్లు, గోళ్ళ సూర్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెస్ హనుమంత రాయుడు, పట్టణ అధ్యక్షులు సుధీర్, కౌన్సిలర్ లక్ష్మన్న, పరమేశ్వరప్ప, ముదిగల్లు శ్రీనివాసులు, బిక్కి హరి, కళ్యాణదుర్గం జడ్పిటిసి బొమ్మన్న, ఎంపీపీ అంజి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణ, ఎర్రంపల్లి కృష్ణమూర్తి, అభిషేక్ రెడ్డి, రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళను రాజకీయంగా ఎదుర్కోలేక...
# టిడిపి నాయకుల భౌతిక దాడులు

**విలేకరుల సమావేశంలో వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ దీపిక మండి పాటు**



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ టి యన్ దీపికమ్మ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు చౌలూరు మధుమతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నాయకులు ఇటీవల మా వైసీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేసి వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులను బనాయిస్తూ వారిని మానసికంగా హింసించడమే ఒక పనిగా పెట్టుకున్నారని వాపోయారు. రెండు రోజుల క్రితం వైసీపీ బీసీ నాయకులు ప్రశాంత్ గౌడ్ పైన కూడా అక్రమంగా అన్యాయంగా కేసు బనాయించారనీ, ఆయన ఏదో వ్యాపారం చేసుకుంటుంటే దాన్ని ఓర్వలేక ప్రశాంత్ గౌడ్ ఎక్సైజ్ సిఐ ని బెదిరించారనీ ప్రశాంత్ గౌడ్ పై దారుణంగా అక్రమ కేసు బనాయించారనీ అన్నారు. టిడిపి నాయకులు చేస్తున్న అక్రమ - అవినీతి సంపాదనను మేము ప్రశ్నిస్తున్నామని ఒకే ఒక ఉద్దేశంతో మా పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడం కావచ్చు, మా నాయకులపై అక్రమ కేసులు పెట్టడం కావచ్చు మా కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయాలని ఇలాంటి నీచమైన రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఒక బిసి మహిళ ను రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఇది ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఏది ఏమైనా ఈ నా జీవితం హిందూపురం ప్రజలకు అంకితం ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తా, జగనన్న చేసిన అభివృద్ధి పనులు పథకాలు హిందూపురంలో ప్రతి గడపకు తిరిగి గుర్తు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డుల పరిశీలన, విచారణ జరుపుతాం

**తహశీల్దార్ మోహన్‌కుమార్**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి పంచాయతీలోని సర్వే నెం.164-4,5,6లోని స్థలము వివాదంపై రెవిన్యూ రికార్డులను పరిశీలించి...ఆ స్థలములో ఎవరైకైనా డి.పట్టాలు...గతంలో..మంజూరు చేశారో... ఎవరైనా కొనుగోలు చేశారో అనే అంశాలపై రెవిన్యూ రికార్డులను పరిశీలించి.. సంబంధిత వ్యక్తులతో.. గుడిసెలు వేసిన సీపీఐ నాయకులతోను విచారణ జరిపి త్వరలోనే పూర్తి నివేదిక అందచేస్తామని తహశీల్దార్ మోహన్‌కుమర్ సోమవారం తెలియజేశారు.

# బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** బాలుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, జిల్లాలో కిషోర్ వికాసం కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోర్ వికాస బ్యాడ్జ్‌లు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. జిల్లా పరిధిలో అబ్బాయిల కోసం "యువ", అమ్మాయిల కోసం "సఖి" అనే పేర్లతో గ్రూపులను ఏర్పాటు చేసి, ఆయా గ్రూపుల నాయకత్వ బాధ్యతలు చేపట్టే లీడర్లకు ఈ బ్యాడ్జ్‌లు ఇవ్వబడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని "నో బ్యాగ్ డే" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన నేపథ్యంలో"కిషోర్ వికాసం" కార్యక్రమాన్ని పునఃప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11%-%14 సంవత్సరాల వయస్సు ఉన్న విద్యార్థులను ఒక గ్రూపుగా, 15%-%18 సంవత్సరాల లోపు ఉన్న కిశోరులను మరో గ్రూపుగా విభజించి, వారికి సంబంధించిన 12 ముఖ్య అంశాలపై అవగాహన కార్యక్రమాలను వేసవి శిబిరాల రూపంలో జిల్లాలో నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఆదేశాల మేరకు విద్యాశాఖ ద్వారా మొత్తం 450 నోడల్ టీచర్లను ఎంపిక చేసి ఆమోదించారని, వీరి తోడ్పాటుతో పాటు మహిళాభివృద్ధి%-%శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, మహిళా పోలీసులు కలిసి ప్రతి శనివారం ప్రభుత్వ పాఠశాలలలో ఒక అంశాన్ని విద్యార్థులతో చర్చిస్తూ కిషోర్ వికాసం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు.

# రాయలసీమ ప్రాంత రైతులకు నీళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుది

- కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై అన్నదాతలు హర్షం
- పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం గురించి రైతులకు ఇంటింటికి వెళ్లి వివరించిన ఎమ్మెల్యే కందికుంట
- జగన్మోహన్ రెడ్డి మాటలన్నీ అబద్ధాలే
- పులివెందులకు కూడా కదిరి నుంచే నీళ్లు ఇచ్చాము
- రైతన్న మీకోసం కార్యక్రమంలో

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు మానస పుత్రిక హంద్రీనీవా సుజల స్రవంతి పథకమని, ఆ పథకం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంత రైతాంగానికి నీళ్లు ఇచ్చారని.. ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి రూరల్ మండలంలోని కొండమనాయనిపాలెం గ్రామంలో నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ గ్రామ పరిధిలో ఇంటింటికి వెళ్లి రైతు సోదరులతో ముఖాముఖిగా మాట్లాడారు. ప్రభుత్వం రెండు విడతలుగా అన్నదాత సుఖీభవ పథకం కింద అందించిన నిధులు లబ్ధిదారులకు అందాయా లేదా అని ఎమ్మెల్యే తెలుసుకోవడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ఎమ్మెల్యేగా కందికుంట రైతులకు వివరించడంతో పాటు కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండు విడతలుగా ఇప్పటికే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు పేర్కొన్నారు. రైతుల కష్టసుఖాలను తెలుసుకున్న వ్యక్తిగా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి రైతుకు ఏడాదికి 20వేలు నగదు ఖాతాల్లో ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని పేర్కొ న్నారు. దుర్భరమైన పరిస్థితులు ఒకప్పుడు ఉండేవని, రైతులు వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. కానీ ఈరోజు ఆ పరిస్థితులు లేవని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతానికి నీళ్లు ఇచ్చిన మనసున్న గొప్పనేత మన ముఖ్యమంత్రి అంటూ పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నింపడానికి కృషి చేస్తున్నామని, అలాగే కుప్పం ,పుంగనూరు, పులివెందుల ప్రాంతాలకు కదిరి నుంచే నీళ్లు ఇస్తున్నామని తెలిపారు. సొంత నియోజకవర్గానికి జగన్మోహన్ రెడ్డి నీళ్లు కూడా తెప్పించుకోలేకపోయారని, కానీ మన ప్రభుత్వం పులివెందుల నియోజకవర్గానికి అందిస్తోందని, సిగ్గుతో జగన్మోహన్ రెడ్డి తలదించుకోవాలని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రైతుల వద్దకు ఏ ముఖం పెట్టుకొని వెళ్తున్నారంటూ విమర్శించారు. జగన్ మాటలన్నీ అబద్ధాలేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పనిచేయండి


### పార్టీ క్లస్టర్ యూనిట్ ఇంచార్జి లతో సమావేశంలో మంత్రి సవిత



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి సవితమ్మ తెలిపారు. సోమవారం పెనుకొండ లోని క్యాంపు కార్యాలయం లో నియోజకవర్గంకు చెందిన క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలతో మాట్లాడి వారి యొక్క అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ముఖ్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ విధులను శ్రద్ధగా నిర్వహించాలి."పార్టీలో పదవి దక్కడం కూడా గౌరవప్రదమైన అంశం" అని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లో గుర్తింపు తప్ప కుండా దక్కుతుంది. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల్లో నుండి బయటకు తీసుకువస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ ఒక తాటిపై నడిపిస్తున్నారని ,చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన వన్నె చేకూరుతోందని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వంటి సేవలను ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు చేర్చాలని సూచించారు. "బూత్ కన్వీనర్లు, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు గ్రామ, మండల, పట్టణ స్థాయి నాయకులు పార్టీకి వెన్నెముకలు. ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పని చేస్తే పార్టీ బలోపేతం అవుతుంది. ప్రజా విశ్వాసం మరింత బలపడుతుందని మంత్రి అన్నారు. సమావేశం లో సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, సీనియర్ నాయకులు మాధవ నాయుడు, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అంధుల ప్రపంచ టి20 కెప్టెన్ దీపిక మాప్రాంత వాసి కావడం మా అదృష్టం

### తల్లిదండ్రులను అభినందించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 23:** ఉమెన్స్ బ్లైండ్ టి20 వరల్డ్ కప్ విజయం సాధించిన టీమిండియా కు స్థానిక మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శుభాకాంక్షలు తెలిపారు. ఉమెన్ బ్లడ్ టి20 వరల్డ్ కప్ క్యాప్టెన్ దీపిక మా ప్రాంతవాసి అంటూ గర్వకారణంతో చెబుతున్నానని అన్నారు. దీపిక స్వస్థలం అమరాపురం మండలం హేమావతి పంచాయితీ తంబాలహట్టి గ్రామంలో ఉన్నటువంటి దీపిక తల్లిదండ్రులు చిట్టమ్మ చికరంగప్పలను కలిసి పూలమాలలు వేసి శాలవా తో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందుల టి20 ప్రపంచ కప్ భారత్ స్వంతం కావడంలో ముఖ్యపాత్ర కెప్టెన్ దీపిక, కరుణ అను ఇద్దరు అమ్మాయిలకు దక్కడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అందుల క్రికెట్లో మహిళల కోసం నిర్వహించిన తొలి అందుల టి20 ప్రపంచ కప్ లో దీపిక సారథ్యంలోని భారత విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. అందులో భాగంగా దీపిక తల్లిదండ్రులను కలిశామని వారి కుటుంబానికి అలానే దీపిక ఎదగుదలకు మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి తెలియజేశారు. దీపిక మా ప్రాంత వాసే అంటూ చెప్పుకోవడం చాలా గర్వకారణమని మన నియోజకవర్గం లో మట్టిలో మాణిక్యం అంటూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనరీ కృష్ణమూర్తి, మాజీ జెడ్పీటీసీ కే నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివ రుద్రప్ప, జై కుమార్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మారుతీ ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, కుమారస్వామి, తిప్పజ్జ, కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ హనుమంతరాయప్ప, ఎంపీటీసీ ఓంకార స్వామి, కెంకేర శివన్న, ఫీల్డ్ అసిస్టెంట్ గౌడ రంగప్ప, నవీన్ కుమార్, దాదు, గున్నేపల్లి దయానంద, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.



## చట్టబద్ధమైన దత్తత శ్రేయస్కరం

### జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్: –** ప్రతి సంవత్సరం నవంబర్‌ను దత్తత మాసంగా నిర్వహించాలని సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (%జూా=ూా%) సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, జిల్లాలో దత్తతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. సోమవారం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ రూపొందించిన దత్తత అవగాహన గోడపత్రికలను జాయింట్ కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ అనాథలు, విడిచిపెట్టబడిన పిల్లలు (%ూాఝఅంశీఅవఎ%) మరియు సరెండర్ చేసిన పిల్లలను కేవలం చట్టపరమైన ప్రక్రియల ద్వారా మాత్రమే దత్తత తీసుకోవాలని ప్రజలకు సూచించారు. %జూా=ూా% మార్గదర్శకాల ప్రకారం దత్తత ప్రక్రియ పూర్తిగా ఆన్లైన్ ద్వారా, గుర్తింపు పొందిన ఎస్ఏఏ ల ద్వారా మాత్రమే చేయాల్సి ఉంటుందని, ఈ చట్టబద్ధ విధానం పిల్లల భవిష్యత్తు భద్రతకు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ ఏడాది అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భిన్న ప్రతిభావంతుల పిల్లల దత్తతను ప్రోత్సహించేలా ప్రత్యేక కార్యక్రమాలను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, ఐసిడిఎస్ పీడీ ప్రమీల, డీఈఓ క్రిష్ణప్ప, డీఎంహెచ్వో మహేష్, డీసీపీఓతో పాటు ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## రైతును రాజు చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** రైతులను రాజులుగా చేయడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం అని మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సహకార సొసైటీ కార్యాలయం వద్ద రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ముఖ్య మంత్రి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులు జమకాని వారు సమీపంలో రైతు సేవ కేంద్రాలలో సంప్రదించాలని సూచించారు. రైతులు సాగు చేస్తున్న పంటలను గిట్టుబాటు ధర, ప్రభుత్వం కొనుగోలు చేయుటకు అవకాశం కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ దేవేందర్ నాయక్, ఎంపీడీవో పార్థసారథి, డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి, రైతులు ,కస్టర్ల ఇంచార్జ్ దండే రవిశంకర్ ,గంగిరెడ్డి , మురికినాటి రామిరెడ్డి , దేరంగుల శ్రీనివాసులు ,గంగులప్పా, మౌలా సాబ్ , పెడబల్లి కృష్ణారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేద కుటుంబాలకు పక్కాగృహాల నిర్మాణం

### ఎంపీడీవో కుల్లాయి స్వామి..



**కూడేరు మేజర్ న్యూస్:–** కూడేరు మండల ఎంపీడీవో కుల్లాయి స్వామి విలేకరులతో మాట్లాడుతూ.ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, ఏపీ గ్రామీణ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది అని, ఇందులో అర్హత కలిగిన ప్రతి పేద,కుటుంబము వారికి ఇంటి స్థలం ఉన్నా, లేకున్నా ప్రతి ఒక్కరూ ఆయా గ్రామాలలో జరిగేసర్వేలో లబ్ధిదారులు పేరు నమోదు చేసుకోవలసినదిగా ఎంపీడీవో కుల్లాయి స్వామి విలేకరుల సమావేశంలో సోమవారం తెలియజేశారు. ఈ సర్వే నవంబర్ నవంబర్ నెల28 వ తేదీవరకు మాత్రమే అమలులో ఉంటుందని, కూడేరు మండలంలోని ప్రభుత్వ హౌసింగ్ కార్యాలయము నందు లబ్ధిదారులందరూ తమ పేరు నమోదు చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశం ఉపయోగించవలసినదిగా ఆయన ప్రజలను కోరారు. ఈ విషయంపై మీకు సందేహాలు ఉన్నాయెడల ఇంజనీరింగ్ అసిస్టెంట్ హౌసింగ్ ఏఈ, వెల్ఫేర్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ కార్యదర్శులనుసంప్రదించి పూర్తి సమాచారంను తెలుసుకోవాలని తెలిపారు . ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా మీ వివరములు ఆన్లైన్లో నమోదు చేసుకొనవలసినదిగా ఎంపీడీవో కుళాయి స్వామి మండల గ్రామీణ ప్రజలుకు కోరారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించండి

**- విజయవాడ జాయింట్ కమిషనర్ డా ఎన్ రమేష్ నాథ్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు మరింత వైద్య సేవలను అందించాలని విజయవాడ జాయింట్ కమిషనర్ డా ఎన్ రమేష్ నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రిలోని ప్రతి వార్డును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. దీంతోపాటు అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. తదుపరి రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయి అన్న విషయాన్ని వారే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రక్త పరీక్షలు, కాన్పులు, రెఫర్ కేసులు, ఫిర్యాదు లొకేషన్ తదితర వాటిపై వారు తగిన వివరాలను ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ తిప్పేంద్ర నాయక్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. రోగులకు రోగాన్ని బట్టి సరైన వైద్యం అందించేలా సేవాభావంతో అందరూ బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. ఎక్కడ ఎటువంటి లోపాలకు తావు ఇవ్వరాదని తెలిపారు. పర్యవేక్షణలో లోపాలు ఉండరాదని తెలిపారు. ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది, బోధ నేతల సిబ్బంది ఎప్పటికప్పుడు పనులను చేసేలా మరింత శ్రద్ధను ఘనపరచాలని తెలిపారు. తదుపరి వైద్యులతో, ఆసుపత్రి కార్యాలయ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రికి మంచి గుర్తింపు వచ్చేలా, విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ తిపేంద్ర నాయక్ తో పాటు సి ఎస్ ఆర్ఆర్ఎం ఓ హరి శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, ఏవో ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత రక్తదాన శిబిరమునకు విశేష స్పందన

**- జనసేన పార్టీ నాయకులు డిష్ రాజు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : సత్య సాయిబాబా 100వ జన్మదిన వేడుకల సందర్భంగా ధర్మవరం పట్టణంలోని 13వ వార్డ్ యాదవ వీధిలో జనసేన పార్టీ నాయకులు డిష్ రాజు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, బట్టల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలకు విశేష స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సత్యసాయి బాబా చేసిన మానవ సేవలు మరువలేనివని, ముఖ్యంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా లక్షలాది మందికి పూర్తిగా ఉచిత వైద్యం అందించారని వారు గుర్తుచేశారు. మానవ సేవే మాధవ సేవ అనే భావంతో ప్రజలకు నిత్యావసరమైన తాగునీరు అందించే సేవా కార్యక్రమాలు సహా అనేక సేవలను సాయిబాబా జీవితాంతం నిర్వహించారని తెలిపారు. బాబా ఎల్లప్పుడూ ప్రజల హృదయాలలో కొలువై ఉంటారని ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని, సాటి మనిషికి సహాయం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలకు చీరలను అందజేసి, రక్తదాన శిబిరంలో పాల్గొని 50 మంది రక్తదానం చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ప్రశంస పత్రాలు అందజేశారు. తదుపరి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నదానం చేశారు. అదేవిధంగా డిష్ రాజు యాదవ వీధిలో నిర్మిస్తున్న వినాయకుని ఆలయానికి లక్ష రూపాయలు, అదేవిధంగా ఓడిసి మండలంలో నిర్మిస్తున్న శివాలయానికి 50 వేల రూపాయలు విరాళంగా చిలకం మధుసూదన్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, వృద్ధులకు, అనాథలకు బెడ్ షీట్స్ వితరణ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పేద వృద్ధులకు అనాథలకు బెడ్ షీట్స్ ను ఆర్యవైశ్య యువజన సంఘం మాజీ అధ్యక్షులు సత్రశాల నాగకిరణ్ లక్ష్మీ జువెలర్స్ బెంగళూరు వారి దాతృత్వంతో, హర్షిత సుదర్శన్ హొసూర్, బ్రావిష్ జ్యువెలర్స్ హైదరాబాద్ వారి సహకారంతో సాంస్కృతిక మండలి అధ్యక్షులు సత్రశాల ప్రసన్నకుమార్ కార్యదర్శి సోలి గాళ్ళ వెంకటేశులు, డైరెక్టర్ సత్రశాల సత్యనారాయణ, సత్రశాల వినయ్ కుమార్, సో లిగార్ల భార్గవ్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి హాజరు కావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, నిరుపేద వృద్ధులకు అనాథలకు దుప్పట్లు పంపిణీ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సాంస్కృతిక మండల ఈ టెస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ముమ్ముందు మరింత విస్తృతంగా మా సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక మండలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భవాని శంకర్ ఆలయంలో చోరీ

**నాలుగు కేజీల ఇత్తడి గోపుర కలశం ఎత్తుకెళ్లిన దుండగులు**



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలంలోని బూదిలి గ్రామంలో వెలసిన భవాని శంకర్ ఆలయంలో చోరీ జరిగిన సంఘటన ఆదివారం రాత్రిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు బూదిలి గ్రామంలోని భవాని శంకర్ ఆలయం గోపుర కలశం ప్రతిష్ట సమయంలో నాలుగు కేజీల ఇత్తడి కలశంను దాదాపు రూ.40వేల విలువతో ఏర్పాటు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయం పైకి ఎక్కి గోపుర కలశాన్ని ఎత్తుకెళ్లారని వాపోయారు. అయితే గ్రామంలో ఇటీవల స్టార్టర్ చోరీలు కేబుల్ వైర్ చోరీలు దొంగతనాలు తరచూ జరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతన్న మీకోసం కార్యక్రమం..

**-వ్యవసాయ శాఖ అధికారి కవిత**



**రామగిరి మేజర్ న్యూస్** వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతుల జీవితాలకు కొత్త దిశనిచ్చేందుకు వ్యవసాయంలో పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించడమే ఉద్దేశంగా గల కార్యక్రమమే రైతన్న మీకోసం అని రామగిరి మండల వ్యవసాయ శాఖ అధికారి కవితా పేర్కొన్నారు. సోమవారం రామగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారు ఇంటింటికి తిరిగి రైతులకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారుకూటమి ప్రభు త్వం ఏర్పడినప్పటి నుంచి రైతులకు అందుతున్న అన్నదాత సుఖీభవ, సీఎం కిసాన్ వంటి పథకాలను గూర్చి వివరించారు ఈ కార్యక్రమంలో వీఆర్వో ముత్యాలప్ప, మరియు సాయి రఘునాథ్ గౌడ్, వెటర్నరీ డాక్టర్ వందన, భూత్ కన్వీనర్ ఎల్ నాగరాజు, యూనిట్ ఇన్చార్జి బోయ గణేష్, కో బూత్ కన్వీనర్ వడ్డీ నాగరాజు రైతులు డీజిల్ గంగన్న, తలారి ఓబులేసు, ఎం రఘువీర, చల్లగుండ్ల సుధాకర్, బోయ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెగుళ్ల నియంత్రణకు చిత్తశుద్ధి బీజామృతంతో విత్తన శుద్ధి

**-ప్రకృతి వ్యవసాయంతో లాభాల అభివృద్ధి**
**-ఏపీ సీఎన్ఎఫ్ జిల్లా మేనేజర్ లక్ష్మానాయక్**

బత్తలపల్లి మేజర్ న్యూస్ : సాగుచేసిన పంటల తెగుళ్లు నివారించాలంటే బీజామృతంతో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలని ఏపీ సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మనాయక్ సూచించారు. సోమవారం బత్తలపల్లి మండలం ఈదుల ముస్టూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. మాట్లాడుతూ కృత్రిమంగా తయారయ్యే రసాయనక ఎరువులు వాడడం వల్ల భూమిలో మిత్ర పురుగు, శత్రు పురుగులు కనిపించకుండా పోతాయన్నారు వాటి వల్ల భూమిలో ఉన్న సారవంతం లేకుండా పోవడం వల్ల రైతులు సాగుచేసిన పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయన్నారు కావున ప్రకృతితో తయారయ్యే పశువుల ఎరువు వాడకం వల్ల రైతులు అధిక లాభాలను పొందుతారు అన్నారు. దీనివల్ల రైతులకు తక్కువ ఖర్చుతో పంటలు సాగు చేయడం ఎంతో సులభంగా ఉంటుందని వివరించారు. ప్రతి రైతు కూడా పంటలు సాగు చేసే సమయంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా ఏటీఎం, ఏ- గ్రేడ్, పీఎండీఎస్ మోడల్ పై సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ నరేంద్ర, డాక్టర్. నవీన్, కేవీక్ సైంటీస్ట్ ఏవో ఓబులరెడ్డి, ఏంటీ హరికుమార్, గంగమ్మ, వెంకటేష్, హరీష్, కీర్తన తదితరులున్నారు.

## రైతన్న-మీ కోసం ఇంటింటి సర్వే ప్రారంభం



చెన్నైకొత్తపల్లి:(మేజర్ న్యూస్) మండలంలోని ప్యాదిండి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన 'రైతన్న- మీ కోసం' ఇంటింటి ప్రచారం సర్వే కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. రైతులను నేరుగా కలిసి, వారి సమస్యలు మరియు అవసరాలను తెలుసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి డివిజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (ఏ.డి. అగ్రికల్చర్) లక్ష్మానాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల వ్యవసాయ అధికారి (ఏ.ఓ) యం. మురళీకృష్ణ ఎం.పీ.ఇ.ఓ రామ్మోహన్ రెడ్డి, మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో గ్రామ రైతులు పాల్గొన్నారు.లక్ష్మానాయక్ మాట్లాడుతూ, రైతన్న- మీ కోసం ఇంటింటి ప్రచారం సర్వేను ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి యం. మురళీకృష్ణ మాట్లాడుతూ, ఈ సర్వే మండలంలో పూర్తిస్థాయిలో విజయవంతం చేయడానికి తమ శాఖ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, రైతులు సహకరించి వివరాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమం ప్యాదిండి గ్రామం నుండి మొదలై, మండలంలోని అన్ని గ్రామాలకు విస్తరిస్తుందని ఆయన తెలియజేశారు.

## మృతుడికి నివాళి అర్పించిన మాజీ ఎంపిపి విద్యాధరణి



గోరంట్ల, మేజర్ న్యూస్ : పట్టణంలోని 4వ వార్డులో నివాసం ఉంటున్న మీచ్చుర్ బాషా అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ యంపిపి విద్యాధరణి వెళ్లి మృతదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు ఓదార్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలాని వారికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్ భాష తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుతో..

# రైతులకు లాభాలు

**• ప్రభుత్వం సబ్సిడీ తో అందిస్తున్న ఉలవలను సద్వినియోగం చేసుకోవాలి**

**• టిడిపి నాయకుడు దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి**



**తనకల్లు, మేజర్ న్యూస్ :** ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవడం వల్ల రైతులు అధికంగా దిగుబడి సాధించవచ్చని.. రైతులకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు, డీలర్ దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గొల్లవారిపల్లి సచివాలయం రైతు సేవా కేంద్రం వద్ద ప్రభుత్వం రైతులకు 80% సబ్సిడీ తో అందిస్తున్న ఉలవలు పంపిణీ కార్యక్రమానికి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సచివాలయం పరిధిలోని పలు రైతులకు ఆయన చేతుల మీదుగా ఉలవలు పంపిణీ చేయడం జరిగింది. సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవడం లో ఆలస్యం కావడంతో పంటల సాగు విస్తీర్ణం తగ్గిందని, రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకుని లబ్ధి పొందాలన్నా ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో ఉలవలును పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ ధరతో అందిస్తున్న ఉలవలు ను రైతులు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. అలాగే ఇటీవల పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతు ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం రూ. 7 వేలు జమ చేయడం జరిగింది. రైతులను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో పాటు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ సేవే నాయక్, టిడిపి నాయకులు రెడ్డప్పరెడ్డి,కే. రమణారెడ్డి, రవీంద్రారెడ్డి, శంకర్ రెడ్డి , రెడ్డిఖాన్, నరసింహులు,శ్రీనివాసులు లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## తాను పస్తులున్నా సమాజం

# ఆకలి తీర్చే దాత రైతన్న



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** వ్యవసాయ సాగు నష్టాలు, కష్టాలు తెచ్చితాను ఆకలితో ఉన్నా సమాజానికి అన్నం పెట్టే దాత రైతన్న అని, వారి సమగ్రాభివృద్ధి, స్వయం సాధికారత కోసం కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలుగు దేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో తెలుగుదేశం నాయకులు రైతులతో ప్రత్యేక సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ నానాటికి పెరిగిపోతున్న సాగు వ్యయం, కూలీల కొరత, పంటకు గిట్టుబాటు ధర లభించక అప్పుల ఊబిలో కూలిపోతున్న రైతాంగానికి ఊరట కల్పించడానికి స్వయం సమృద్ధి సాధించడానికి, నూతన సాగు విధానాలు చేపట్టడానికి కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం, సలహాలు సూచనలు అందించడానికి ప్రత్యేక ప్రణాళికలు చేపట్టడం జరిగిందన్నారు.గ్రామీణ రైతాంగ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైన నాడే దేశ పురోభివృద్ధి సాధ్యమని, కూటమి ప్రభుత్వం ఈ చర్యలను చేపట్టిందన్నారు. అందులో భాగంగా ప్రతి ఎకరాకు సాగునీరు అందించడానికి, ప్రత్యేక నిధులు ప్రణాళికలు రూపొందించిందని, అసంపూర్తి ప్రాజెక్టుల పూర్తి చేయడానికి నీటి భద్రత కల్పించడానికి చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుత కాలానికి, సమాజానికి అవసరమైన పంటల సాగు వ్యవసాయ ఆధునిక సాంకేతికంగా ప్రోత్సహించడానికి, ఆహార శుద్ధి, గిట్టు బాటు మద్దతు ధర అందించడానికి, వాడు రైతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. రైతాంగ సమగ్ర అభివృద్ధి ద్వారా దేశ రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం భావించడం జరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక ఆదాయంలో ప్రధాన పాత్ర పోషిం చేలా వ్యవసాయ రంగాన్ని ఆధునికంగా నూతన వంగడాలతో తీర్చిదిద్దడానికి చెడలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల పూర్తి చేయడం, అదనపు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోంది అన్నారు, రైతాంగాన్ని ఆర్థికంగా ఆదుకొన డానికి సబ్సిడీ ధరలపై నాణ్యమైన ఎరువులు, క్రిమి సంహారక మందులు, విత్తనాలు, ఆధునిక యంత్ర పరికరాలు, వంటివి అందివ్వడం జరుగుతోందన్నారు. రైతాంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రవీంద్ర, టిడిపి నాయకులు ఆనంద్, మల్లెల నారాయణస్వామి, అశోక్, పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

## 80 శాతం సబ్సిడీతో

# రైతులకు ఉలవలు పంపిణీ

**- మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప**

**మడకశిర, మేజర్ న్యూస్:** రైతు సేవ కేంద్రం లో 80% సబ్సిడీతో ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప తెలిపారు. స్థానిక పట్టణంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, టౌన్ కన్వీనర్ ఆధ్వర్యంలో రైతులకు ఉ లువలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప మాట్లాడుతూ,10కేజీల ఉలువల బ్యాగ్ పూర్తి ధర 560/- సబ్సిడీ 448 రూ, లు ఫోను రైతు వాటా 112రూపాయలు మాత్రమే రైతులు చెల్లించాలన్నారు. రైతు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, మొబైల్ రైతు సేవ కేంద్రానికి తీసుకునిరావాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తిమ్మప్ప రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు, టౌన్ కన్వీనర్ నాగరాజు, రైతు సేవ కేంద్రం సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



## మడకశిర బైపాస్ కెనాల్

# పనులను వేగవంతం చేయండి

**- హంద్రీనీవా కాలువ మరమ్మతుల నిధులను విడుదల చేయండి.**

**- మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు వినతి..**



**మడకశిర, మేజర్ న్యూస్:** మడకశిర బైపాస్ కెనాల్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటివనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విన్నవించారు. అమరావతిలోని ఏపీ సచివాలయం మంత్రి నిమ్మల కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మడకశిర నియోజకవర్గంలో నీటి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన బైపాస్ కెనాల్ విషయంలో సత్వర నిర్ణయం తీసుకోవాలన్నారు. అవసరమైన చర్యలు తీసుకొని పనులు మొదలుపెట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు ను ఎమ్మెల్యే కోరారు. బైపాస్ కెనాల్ కు సంబంధించిన పూర్తి వివరాలను ఆయన మంత్రికి అందజేశారు. అదేవిధంగా హంద్రీనీవా కాలువల మరమ్మతులకు సంబంధించిన పనుల పురోగతి వివరాలను మంత్రి నిమ్మల రామానాయుడుకు ఆయన వివరించారు. ఈ పనులకు సంబంధించిన బిల్లులు, నిధులు విడుదల పెండింగ్ వివరాలను ఎమ్మెల్యే వివరించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో గాలికొదిలేసిన హంద్రీనీవా మరమ్మతులు వేగంగా జరుగుతున్నాయని, పనులకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయించాలని మంత్రి నిమ్మల రామానాయుడు ను ఎమ్మెల్యే ఎంఎస్ రాజు వినతి పత్రం ద్వారా విన్నవించారు. అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందిస్తూ మడకశిర బైపాస్ కెనాల్ విషయాన్ని వేగవంతం చేస్తామని, హంద్రీనీవా కాలువ మరమ్మతుల నిధులు విడుదల చేసేందుకు చర్యలు చేపడతామని మంత్రి ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

## అండర్-7 స్కేటింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్ పోటిల్లో అమిన్‌తాజ్ అద్భుత ప్రతిభ

**రెండు బంగారు పతకాలు, 1వెండి పతకం కైవసం**





**అనంతపురము మేజర్ న్యూస్ :** పూణే వేదికగా నిర్వహించిన అండర్%-%7 బాలికల స్కేటింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటిల్లో నగరంలోని పాతూరు ఆసర్ వీధికి చెందిన చెందిన యక్కలూరు అమిన్‌తాజ్ అద్భుత విజయాన్ని నమోదు చేసుకుంది. ఈ పోటిల్లో వివిధ విభాగాలలో ప్రతిభను ప్రదర్శించిన అమిన్‌తాజ్ 2 బంగారు పతకాలు, 1 వెండి పతకాన్ని కైవసం చేసుకుని దేశం, రాష్ట్రం, జిల్లా పేరును అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టింది. శిక్షకుల మార్గదర్శకత్వంలో కఠిన శ్రద్ధతో సాధన చేసిన అమిన్‌తాజ్ ఈ విజయంతో చిన్న వయస్సులోనే ఓ పెద్ద మైలురాయిని చేరుకుంది. పోటీల్లో పాల్గొన్న దేశాల మధ్య కఠిన పోటీలో నిలిచి పతకాలను సొంతం చేసుకోవడం ఆమె ప్రతిభకు నిదర్శనం. అమిన్‌తాజ్ అద్భుత విజయంపై తల్లితండ్రులు, ఖలీల్,రుబీనా, కోచ్‌లు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## తైక్వాండో పోటిల్లో రాహుల్‌కృష్ణకు బంగారు పతకం




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బెరలిలో జరుగుతున్న జాతీయ తైక్వాండో పోటిలల్లో జిల్లా కేంద్రానికి చెందిన గుజ్జుల రాహుల్ కృష్ణ బంగారు పతకం సాధించాడు. నగరంలోని లక్ష్మి సేనర్జి స్కూలో 8వ తరగతి చదువుతున్న రాహుల్ కృష్ణ.. తైక్వాండోలో కోచ్ రామాంజనేయులు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నాడు. కృషి, పట్టుదలతో తైక్వాండో పోటిల్లో బంగారు పతకం సాధించిన రాహుల్ కృష్ణ లక్ష్మి ఎనర్జి స్కూల్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి అభినందించారు.

## ప్రియమైన విందులకు కొత్త చేరిక

# అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్

**వినియోగదారులకు రుచికరమైన అనుభూతి**





**అనంతపురము మేజర్ న్యూస్ :** సీజన్‌లో అరుణ్ ఐస్‌క్రీమ్స్.. నిజమైన పాలు, క్రీమ్‌తో తయారు చేసిన ఐస్‌క్రీంల శ్రేణికి పేరుగాంచిన కాసాటా స్లైస్, ఐకోన్, ఐబార్, స్పైరల్, బైట్స్, బాల్ ఐస్‌క్రీం, ఐస్‌క్రీం శాండ్‌విచ్ , పుషప్ కాటన్ క్యాండీ వంటి ఐకానిక్ ఉత్పత్తులతో పాటు, మరింత ప్రియమైన విందుల శ్రేణికి కొత్త చేరికగా అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్ పరిచయం చేసింది. తాజా ఆవిష్కరణ ఐస్‌క్రీమ్‌ల ప్రపంచానికి ఉత్సాహభరితమైన కొత్త మలుపును అందిస్తోంది. రిఫ్రెష్‌గా, ఉల్లాసభరితంగా, పూర్తిగా ఆస్వాదించదగినదాన్ని కోరుకునే వినియోగదారులను ఆకర్షించేందుకు రూపొందించిన ఈ చిన్న బైట్-సైజు ఆనందం సరదా మరియు రుచికరమైన అనుభూతిని కలిపి అందిస్తుంది. అరుణ్ ఐస్‌క్రీమ్స్ నుండి ఇటీవలి ప్రయోగం అన్ని వయసుల వారిని ఆకర్షించే క్లాసిక్ ట్రీట్స్‌ను పునఃరూపకల్పన చేయడం, స్థిరమైన నాణ్యతతో, ఈ బ్రాండ్ తరతరాల కుటుంబాలను సంతోషపరచడంలో మరియు యువ ప్రేక్షకులతో లోతుగా కనెక్ట్ అవ్వడంలో నిబద్ధతగా కొనసాగుతోంది. కీలక ప్రాంతాల్లో నిర్వహించిన మార్కెట్ ట్రయల్స్‌లో వినియోగదారుల నుంచి అఖండమైన సానుకూల స్పందన లభించింది. వినియోగదారులు ఐస్‌క్రీం డోనట్ యొక్క ప్రత్యేక రుచి కలయిక, క్రీమీ టెక్స్చర్, ఆకర్షణీయమైన ప్రదర్శనను ఎక్కువగా ప్రశంసించారు. సరైన మోతాదులో కలపబడి తయారుచేయబడిన, ఆకట్టుకునే రుచిగా గొప్ప ఆనందాన్ని ఇచ్చే అరుణ్ ఐస్ క్రీమ్ డోనట్ ఎప్పుడైనా తినదగిన పరిపూర్ణ ట్రీట్ ం పార్టీలు, కుటుంబ సమావేశాలు లేదా వారాంతపు కోరికలను సరదాగా, కొత్త రూపంలో తీర్చడానికి ఉత్తమమైనది. రూ. 10 ధరకు అరుణ్ ఐస్‌క్రీమ్ డోనట్స్ బెల్జియన్ చాక్లెట్ /కుకీ ఎన్ క్రీమ్ వేరియంట్లలో / రుచులలో అన్ని హెచ్‌ఏపీ డైలీ, అరుణ్ ఐస్ క్రీమ్ రిటైల్ అవుట్‌లెట్‌లలో లభించనున్నాయి.

### శ్రీనివాస హాస్పిటల్‌పై

# అడ్వకేట్ దాడి!!

**7 మంది అరెస్ట్, రిమాండ్ కు తరలింపు!!**
**పార్టనర్‌షిప్ రగడ వలన జరిగిన దౌర్జన్యం**
**- అనంతపురం 2 టౌన్ పోలీసులు వేగవంతమైన చర్య,,**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.అనంతపురం టౌన్‌లోని సాయి నగర్ 3%తీస% క్రాస్‌లో ఉన్న శ్రీనివాస మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆదివారం ఉదయం చూసింది ఒక భయానక దృశ్యం.మారణాయుధాలతో దూసుకొచ్చిన గుంపు%ొా% హాస్పిటల్‌లో జరిగిన అల్లర్లు%ొా% స్టాఫ్‌ను బెదిరింపులు%అన్ని కలిసి నగరాన్ని ఉలిక్కిపడేలా చేశాయి.దాడికి నాయకత్వం వహించిన వ్యక్తి సాధారణుడు కాదు..%అడ్వకేట్ మొగలి సత్యనారాయణ రెడ్డి.ఆయనతో కలిసి వచ్చిన మరో 6 మంది అనుచరులు హాస్పిటల్‌ను ధ్వంసం చేసిన కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు.

**దాడి ఎలా జరిగింది?**

23.11.2025 ఉదయం 9.30.రోగులు, సిబ్బంది తమ పనుల్లో ఉండగా మూడు కార్లు, ఒక మోటార్ సైకిల్ అక్కడికి చేరాయి.వాటిలోంచి దిగిన వ్యక్తులు చేతుల్లో3 సుత్తెలు, 2 మచ్చు కత్తులు, 2 చెట్ల అడ్డాలు, 2 కట్టెలు పట్టుకుని లోపలికి దూసుకెళ్లారు.అడ్వకేట్ బెడుదల శ్రీలత ఇచ్చిన పిర్యాదు ప్రకారం, నిందితులు హాస్పిటల్‌లోకి అక్రమంగా ప్రవేశించి,హత్యాయత్నం చేస్తూ,స్టాఫ్‌ను బెదిరిస్తూ దాడి చేసినట్లు తెలిపింది.పిర్యాదు మేరకు 2 టౌన్ పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.దాడికి అసలు కారణం ు 2020 పార్టనర్‌షిప్‌లో పుట్టిన పగ2020లో "ఓల్డ్ పావని హాస్పిటల్" భవనాన్నిశ్రీనివాస రావు,మొగలి సత్యనారాయణ రెడ్డిరాఘవేంద్ర,బెడుదల శ్రీలత,కలిసి కొనుగోలు చేశారు.శ్రీనిలయం ఫర్మ్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసిన భవనాన్ని తరువాత శ్రీనివాస మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు 10 ఏళ్ల లీజ్‌కు ఇచ్చారు.పార్టనర్‌షిప్‌లో కేవలం రెంటల్ రైట్ మాత్రమే కలిగిన మొగలి సత్యనారాయణ రెడ్డి,ఇటీవల హాస్పిటల్ షేర్ ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు



విచారణలో బయటపడింది.హాస్పిటల్ మళ్లీ ప్రారంభం కానున్న సంద ర్భంలో, షేర్ రాని కోపంతోదాడి జరిపించినట్లు పోలీసులు గుర్తించారు.అరెస్టు ఆపరేషన్, ప్రసన్నాయపల్లి గేట్ వద్ద పట్టు,24.11.2025 మధ్యాహ్నంనిందితుల కదలికలపై సమాచారం అందుకున్న పోలీసులు ప్రసన్నాయపల్లి గేట్ వద్ద ప్రత్యేక బృందం తో ఏర్పాటు చేశారు. అక్కడే,అడ్వకేట్ సత్యనారాయణ రెడ్డి సహా మొత్తం 7 మందిని అరెస్ట్ చేశారు.తమ వెంట తీసుకువచ్చిన 3 కార్లు, 1 బైక్, సుత్తెలు, మచ్చు కత్తులు, చెట్ల అడ్డాలు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం కోర్టులో హాజరుపరచిరిమాండ్‌కు తరలించారు.

**అరెస్ట్ అయిన 7 మంది వివరాలు**

మొగలి సత్యనారాయణ రెడ్డి (45), అడ్వకేట్, అనంతపురం,చిన్నగొర్ల సాయినాథ్ రెడ్డి (46),కాంట్రాక్టర్,బోయ సీతారాములు (23),డ్రైవర్,ప్యారక్క గారి యువరాజ్ (20),కూలీ,యెరుకల చంద్రశేఖర్ (21) %-% వ్యవసాయ కూలీ,సున్ని షాషావలి ఏ షాషు (26),కారు డ్రైవర్, బళ్లారిబురుజుల నవీన్ (25)కారు డ్రైవర్, విడపనకల్లు,పరిశీలనలో తేలిన విషయాలు2 టౌన్ సీఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారము,ఇది సాధారణ గ్యాంగ్ యాక్షన్ కాదు.ప్రణాళికాబద్ధంగా జరిగిన దాడి,హత్యాప్రయత్నం, ధ్వంసం, అక్రమ ప్రవేశం వంటి తీవ్రమైన ఆరోపణలు నమోదయ్యాయి.హాస్పిటల్ పార్టనర్‌షిప్ వివాదం దౌర్జన్యానికి దారితీసిన ఈ కేసునగరాన్ని కుదిపేసింది.విచారణ ఇంకా కొనసాగుతోంది.కోర్టు తీర్పు దాకా ఈ కేసు నగరంలో చర్చనీయాంశంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

### మేయర్ తన సొంత డివిజన్‌ని కూడా

# అభివృద్ధి చేయలేకపోయాడు

**నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**
**డిజీ లక్ష్మీ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**
**గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు**
**రానున్న రోజుల్లో నగరాన్ని ఏపీలో నెంబర్ -1 గా నిలబెడుతాం..**
**ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా**





**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్** అనంతపురం నగర మేయర్ వసీం తన సొంత డివిజన్లో కూడా గతదేళ్లలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోలేకపోయారని.. తాము అధికారంలోకి వచ్చాక 40 లక్షలతో అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరంలో ఆయన అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. అంబేద్కర్ భవన్ సమీపంలో 22 లక్షలతో సిసి రోడ్డుకు భూమికి చేశారు. అనంతము 32 లక్షల తో నిర్మించిన సీసీ రోడ్డుకు రోడ్డును ప్రారంభించారు. ఆ తర్వాత డిజీ లక్ష్మీ సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ డిజి లక్ష్మి పథకం కింద, పట్టణ పేద మహిళలు నడిపే 10,000 కియోస్క్‌ల ద్వారా దాదాపు 20 రకాల ప్రభుత్వ సేవలు అందిస్తారన్నారు. ఈ సేవల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవడం, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు, ధృవపత్రాలు పొందడం వంటివి ఉంటాయన్నారు. దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, తక్కువ ఖర్చుతో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. నగరంలో గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మేయర్ తన సొంత డివిజన్ కి ఏం చేశారో సమాధానం చెప్పాలన్నారు. 30 ఏళ్లుగా సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ కు పరిష్కారం చూపిస్తున్నామని.. వర్షం కారణంగా చెత్త తరలింపు కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవం అన్నారు. ఇక్కడ పూర్తిస్థాయిలో చెత్తను తొలగించి పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 30 కోట్ల రూపాయలతో నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని... రానున్న రోజుల్లో ఏపీలో అనంతపురం నగరాన్ని నెంబర్ వన్ గా నిలుపుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, బెస్త పవన్ కుమార్, రంగాచారి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు పూల భాష, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, మాజీ కార్పొరేటర్ బల్లా పల్లవి, రాజారావు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుమహిళ నాయకులు వడ్డే భవాని, లక్ష్మీనాయుడమ్మ, టిడిపి నాయకులు సరిపూటి శ్రీకాంత్, మణికంఠ బాబు, కాయగూరల శ్రీధర్, నారాయణస్వామి యాదవ్, ఈడీగ నాగభూషణం, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీల్ చైర్లు మాయం..

**దాతలు అందించిన సహాయం కనుమరుగు**
**బిల్లులు చేసుకుంటున్నారని ఆరోపణలు**
**ఆసుపత్రిలో మాయమైన వీల్ చైర్లపై సర్వత్రా విమర్శలు**
**అధికారులు చోద్యం**



అనంతపురం, మేజర్ న్యూస్,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులు పడుతున్న బాధలను ఏమాత్రం పట్టించుకోని అధికార యంత్రాంగం వ్యవహారం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ఇటీవల రవికాంత్ రమణ 2 లక్షల విలువ చేసే వీల్ చైర్లను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అందించారు. పేద రోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన ఆశతో వాటిని అందజేశారు. దీనికి తోడు తాను మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు చేపడతానని ఆరోజు ఆనాడు హామీ కూడా ఇచ్చారు. కానీ ఇక్కడి అధికారుల నిర్లక్ష్యం వారి దౌర్భాగ్యమైన వ్యవహారానికి రోగులకు మాత్రం తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని దౌర్భాగ్యమైన వ్యవహారానికి ఇదే నిదర్శనం. ఆదివారం రాత్రి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వీల్ చైర్లు అందుబాటులో లేకపోవడంతో ఇలా తన భుజాలపై ఎక్కించుకొని వెళుతున్న ఘటన చోటు చేసుకుంది. ఆయా వార్డులకు అందించిన ఇక్కడి సిబ్బంది ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వీల్ చైర్లు అధికంగా ఉన్నాయని వాటిని తమ సొంత ప్రయోజనాల కోసం ఆయా విభాగాలలో దాచి పెట్టారని విమర్శిస్తున్నారు. ఎవరో ఇచ్చిన వాటికి వీరు తమ సొంత దౌర్భాగ్యమైన విధానాలతో రోగుల బాధలు ఏమాత్రం పట్టని వారి నీచ సంస్కృతికి ఇలాంటి చిత్రాలే నిదర్శనం అంటూ విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొని ఉన్న దౌర్భాగ్యమైన పరిస్థితికి అడ్డం పడుతూ అనేక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్న అధికారులలో మాత్రం ఏమాత్రం చలనం కనిపించడం లేదు. దాతలు సహకరించిన వీరి దౌర్భాగ్యమైన విధానాలతో ఆసుపత్రి వ్యవహారం రచ్చకు దారితీస్తోంది. వరుస కథనాలు ప్రచురిస్తున్న వీరిలో కనీస చలనం రావడం లేదు. వాటి ద్వారా రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా తమ దౌర్భాగ్యమైన విధానాలను మార్చుకోవాలని కోరుతున్నారు.

# శతజయంతోత్సవాలు శభాష్ అనిపించేలా నిర్వహించారు

**చంద్రబాబు లోకేష్ తిష్ట వేసి సక్సెస్ చేశారు**
**- ప్రభుత్వ అధికార ట్రస్ట్ సమన్వయంతో పనిచేసింది**
**- మాజీ మంత్రి 'పల్లె' అభినందనలు తెలిపిన సిపిఐ నాయకులు**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక విశ్వాసం, సేవ, అధికార ప్రభుత్వ యంత్రాంగం కలయికతో భగవాన్ సత్యసాయి బాబా శతజయంతోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇదో చారిత్రాత్మక ఘట్టంగా చరిత్రలో మిగిలిపోతుందని సిపిఐ నాయకులు కితాబిచ్చారు. సత్య సాయి జయంతి ఉత్సవాలు ముగిసిన అనంతరం సోమవారం సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, సిపిఐ రాష్ట్ర నాయకులు కాటమయ్య, జింకా చలపతి, ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు లు మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డిని తన స్వగృహంలో కలసి ప్రశంసించారు. స్థానిక శాసన సభ్యురాలుగా సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు గత మూడు నెలలుగా పూర్తిగా శతజయంతోత్సవాలపై దృష్టి పెట్టి సక్సెస్ చేయడంలో కీలక పాత్ర పోషించారని వారు అభినందించారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని జయంతోత్సవాలను ముందుండి నడపడం సత్యసాయి పట్ల ఉన్న భక్తి విశ్వాసానికి ఇదో నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తనయుడు నారా లోకేష్ ప్రభుత్వపరంగా ఇక్కడే తిష్ట వేసి అటు ట్రస్ట్ ఇటు ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ ఎక్కడ లోటుపాట్లు రానీయకుండా చర్యలు తీసుకొని ఎలాంటి లోటు పాట్లకు తావివ్వకుండా విజయవంతంలో తీవ్రంగా కృషి చేశారని వారు పేర్కొన్నారు. సత్య సాయి బాబా ఆశీర్వాదం వల్లనే ఈ వేడుకలను వీరందరి చేత ముందుండి నడిపించారని వారి పేర్కొన్నారు. ఈ శత జయంతి ఉత్సవాలను కల్లారా చూసి తిలకించడానికి వచ్చిన దేశ విదేశీ భక్తులు సైతం ఇక్కడ ఏర్పాట్లను చూసి పరవశించిపోయారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రులతో పాటు ప్రధానంగా పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె సింధూర రెడ్డి లు ప్రభుత్వం తరఫున ప్రత్యేక నిధులు తీసుకురావడం అటు సత్యసాయి ట్రస్ట్ కూడా ఉత్సవాలను భారీగా జరప తలపెట్టాలని భావించడం చూస్తుంటే సత్య సాయి బాబా వెనకుండి భక్తులందరికీ ఎటువంటి లోటుపాట్లు రానీయకుండా పూర్తిగా భక్తి పారావశ్యంతో భక్తులు కొలిచేలా చేశారోమోననిపిస్తోందని వారు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ కూడా భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేసి భక్తులు మనశ్శాంతిగా స్వామిని కొలిచేలా చేయడంలో విశేష కృషి చేశారని ప్రశంసించారు.

# పీఏబీఆర్ కెనాల్ పరిశీలించిన హరీష్ బాబు

**- శాశ్వత సాగునీటి పరిష్కారం కోసం మంత్రి సత్య కుమార్ చొరవ**
**- రాప్తాడు, రామగిరి, కనగానిపల్లి ప్రాంతాల్లో నీటి తరలింపు అవకాశాల పరిశీలన**



శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం నియోజకవర్గ రైతుల సాగునీటి అవసరాలు తీర్చడానికి అత్యంత ప్రాధాన్యమైన నిర్ణయ దిశగా మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవ తీసుకుంటున్నారు. హంద్రీ-నీవా సుజల స్రావంతి (ఎచ్ఎన్ఎస్ఎస్) కెనాల్ నుండి పెన్నా అహోబిలం బ్యాలెన్స్ రిజర్వాయర్ (పీఏబిఆర్) రైట్మెయిన్ కెనాల్‌కు నీటిని మళ్లించే ప్రతిపాదనను అధికారులు ప్రస్తుతం సాంకేతికంగా పరిశీలిస్తున్నారు. ఈ కీలక ప్రణాళిక అమలు అయితే, ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 30 నుండి 40 చెరువులకు దాదాపు1 టీఎంసీ నీరు అందే అవకాశం ఉంది. ఈ నీటి ప్రాజెక్టు ద్వారా తాడిమర్రి, బత్తలపల్లి మండలాల పరిసర గ్రామాల ప్రాంతాల్లోని వేలాది మంది రైతులకు సాగునీటి కొరత తప్పనుంది. ప్రత్యేకించి ఈ సంవత్సరపు రబీ సీజన్‌లో పంటలు వేసుకోవడానికి ఇది అత్యంత కీలక సమయం కావడంతో, రైతులందరికీ తక్షణం నీరు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్, హంద్రీ%-%నీవా ఇంజనీరింగ్ అధికారులు, పీఏబీఆర్ ఇంజనీరింగ్ అధికారులకుఆదేశాలు జారీ చేశారు.హరీష్ బాబు మాట్లాడుతూ...తాడిమర్రి, బత్తలపల్లి రైతులు ఎన్నేళ్లుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఈ ఆందోళనను గమనించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, తక్షణమే నీటి తరలింపు అవకాశాలను పరిశీలించమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా, ఈ సంవత్సరమేుఈ సాగు సీజన్‌లోపేరైతులకు నీరు అందేలా సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది, అని తెలిపారు. అలాగే, మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రజల సమస్యలకు స్పందించే నాయకుడు. రైతుల అవసరం కోసం ఆయన చూపుతున్న చిత్తశుద్ధి, నిబద్ధత ఇలా ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయి. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా మంత్రి సత్య కుమార్ యాదవ్ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు, అని హరీష్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాఘవేంద్రరావు, సంతోష్ నాయక్, రామాంజి నాయక్, బిజెపి నాయకులు పోతుకుంట రాజు ఆకులేటి వీరనారప్ప, బిల్లే శ్రీనివాసులు, సోమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస ధర ఇవ్వండి

**కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి**
**బెనిఫిసర్లకు అందవలసిన ఎన్ఆర్ఈజీఎస్ అమౌంట్...**
**ఎంపీడీవో అకౌంట్లో**
**దాదాపు రూ.16లక్షలు పక్కదారి పట్టిస్తున్న ఎంపీడీవో**
**- జెడ్పిటిసి నాగరాజు**



కంబదూరు, మేజర్ న్యూస్ : రైతులకు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరతో కొనే వ్యక్తులు లేరని, రైతులు కనీస ధర లేక వేసిన పంటలు రోడ్లపై వదిలేసి, అప్పుల్లో కూరుకుపోయినారని జెడ్పిటిసి గుద్దల నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ బాల కిషన్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే లో ఎంపీడీవోతో వైఎస్ఆర్ సీపీ నాయకులు జెడ్పిటిసి నాగరాజు, ముల్కనూర్ తిమ్మరాయుడు, ఎంపీపీ లక్ష్మీదేవిమ్మ తనయుడు భీమేష్ మండల కన్వీనర్ జి హనుమంతరాయ మాట్లాడుతూ మండలంలోని పండించిన పంటకు ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర కొనే నాథుడే లేదని, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వీరు డిమాండ్ చేశారు. ప్రజలకు అందాల్సిన ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులు ఒక్కదారి పట్టిచ్చారన్నారు. బెనిఫిసర్లకు అందవలసిన నిధులను, ప్రజా ప్రతినిధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర వ్యక్తుల అకౌంట్లోకి ఎన్ఆర్ఈజీఎస్ నిధులను ఎంపీడీవో సూర్యనారాయణ దుర్వినియోగం చేశారని, వెంటనే సంబంధిత అధికారులు ఇతను పై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకందాల్సింది నిధులు పక్కదారు పట్టాయని, ప్రశ్నిస్తే, ప్రజా ప్రతినిధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇతర అకౌంట్ లో నుండి, ఎంపీడీవో సూర్యనారాయణ అకౌంట్లోకి దాదాపుగా పదహారు లక్షలు బెనిఫిసర్ నిధులను ఎలా వేసుకున్నారని ఎంపీడీవో సూర్యనారాయణ నిలదీశారు. వెంటనే బెనిఫిసర్లకు అందాల్సిన నిధులను ఇవ్వకపోతే, కలెక్టర్కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, బెనిఫిసర్లకు నిధులు అందేంతవరకు పోరాటం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి వారి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యలతో కూడిన వినతి పత్రం అందించడం జరిగింది. శెట్టూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇంకా నేటికీ పూర్తికాని గ్రామ సచివాలయ భవనాలు శెట్టూరు మండల పరిధిలోని ప్రతి గ్రామంలో మాదిగల కొరకు ప్రత్యేకించి స్మశాన వాటికులను ఏర్పాటు చేయాలని, ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలము మరియు ఇల్లు మంజూరు చేయాలని, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందర సిసి రోడ్డు నిర్మించాలన్నారు. పలు సమస్యలపై తహసిల్దార్ కి విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాదిగ, మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి, మండల ప్రధాన కార్యదర్శి మల్లెల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న సేవలో మంచి ప్రభుత్వం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని దర్గా హొన్నూరు గ్రామ రైతు సేవా కేంద్రంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు అన్నదాత సుఖీభవ రెండవ విడత 46,85,838 రైతన్నల ఖాతాల్లోకి దాదాపు రూ.3135 కోట్ల రూపాయలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జమ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 90%సబ్సిడీ పై బిందు సేద్యం, రైతన్నలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నటువంటి మన మంచి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కేసప్ప, మాజీ ఎంపీటీసీ, ఆ నంద. టిడిపి నాయకులు, నాగప్ప, నాగరాజు, చెట్ల వన్నప్ప, రామాంజి, రఫీ సంతోష్, రాజు, యలవప్ప గారి వన్నూరుస్వామి, తిప్పయ, కెసిఆర్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని నియోజ కవర్గ సమన్వ యకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, ప్రైవేట్ కాలేజీలు ఏర్పాటు చేయడానికి వ్యతిరే కంగా అంబేద్కర్ సర్కిల్లో టౌన్ కన్వీనర్ ఐ సుధీర్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్సిపి నాయకులు మాజీ కన్వీనర్ కౌన్సిలర్ తిరుమల వెంకటేశులు, కౌన్సిలర్ సుధీర్, కౌన్సిలర్ లక్ష్మణ, కౌన్సిలర్ గోపారం శ్రీనివాసులు, కౌన్సిలర్ పరమేశ్వరప్ప, మండల కన్వీనర్ గోళ్ళ సూరి, బోరంపల్లి రామిరెడ్డి మల్లాపురం మల్లి, పాత లింగ, బండమీద రామాంజనేయులు, దొడగట్ట మురళి, బిక్కి హరి, షేక్షావాలి టైలర్ శీను బోరంపల్లి క్రిష్ణరెడ్డి కిరీటి యాదవ్, ఉమాపతి గోపాల్, రామచంద్ర, శ్రీకాంత్ బేరిల రాజు నీరుగంటి సురేష్ అజయ్ చరణ్ చిరంజీవి, ఎరుకుల రాము, హబీ బ్, నేసే గంగాధర, కోట వీధి దేవా, తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా నరసాపురం, శీర్పి గ్రామాల టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్నిక





బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసాపురం, శీర్పి గ్రామాలకు గ్రామ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నరసాపురం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా చిన్నపల్లప్ప ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే శీర్పి గ్రామానికి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులుగా మాదినేని శ్యామ్ సుందర్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, కన్వీనర్ ప్రసాద్, తగ్గుపర్తి రాధాకృష్ణ, నరసాపురం మురళి, విరుపాపపల్లి రాధాకృష్ణ, దుద్దేకుంట తిమ్మప్ప, సర్పంచ్ రామ్మోహన్ చౌదరి తదితరులు పాల్గొన్నార

# సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ గుంతకల్లు పట్టణ, మండల పార్టీలు గుత్తి మండల పట్టణ పార్టీ పామిడి మండల పార్టీ పట్టణ మండల కార్యదర్శిలు సహాయ కార్యదర్శిలు శాఖ కార్యదర్శులు కమిటీ మెంబర్లు ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు హాజరవడం జరిగింది. ఈ సమావేశం సిపిఐ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కామ్రేడ్ బి గోవింద్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పాల్యం నారాయణస్వామి హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కాలంలో దళితులు గిరిజనులు మైనార్టీలు మహిళల మీద దాడులు పెరిగిపోతున్నాయని, ఈ దాడులను అరికట్టడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేసినటువంటి యోధుల కుటుంబాలను డిసెంబర్ 10వ తేదీన జిల్లాలో లలిత కళాపరిషత్ జరిగే కార్యక్రమానికి సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా చేతులు మీదుగా సన్మానాలు చేస్తున్నామని, కావున కమ్యూనిస్టు పార్టీలో పని చేసి మరణించిన అమరవీరుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణుడు సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బి మహేష్, సిపిఐ గుంతకల్లు పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, అదేవిధంగా గుత్తి మండల కార్యదర్శి రాందాస్, పట్టణ కార్యదర్శి రాజు యాదవ్, గుత్తి సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, పామిడి మండల కార్యదర్శి నాగరాజు, పామిడి మండల సీనియర్ నాయకులు రహీం, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, తలారి సురేష్, పట్టణ మండలాల కమిటీ సభ్యులు గ్రామాల శాఖ కార్యదర్శులు, వివిధ ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను

# రద్దు చేయాలని నిరసన



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, సిపిఐ, సి ఎల్ సి, ఓ పి డియర్, సంచార జాతుల సంక్షేమ సంఘం, ఐ ఎఫ్ టి యు, ఏ ఎస్ ఎఫ్ ఐ, తదితర వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సర్కిల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవి ప్రాంతంలో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మా , ఆయన భార్య రాజక్క, టెక్ శంకర్ మరో కొంతమంది మావోయిస్టులను విజయవాడ పరిసర ప్రాంతాలలో పట్టుకొని వచ్చి చిత్రహింసలకు గురిచేసి నిరాయుదులుగా ఉన్న వీరిని ఎదురు కాల్పుల పేరిట బూటకపు ఎన్కౌంటర్లకు పాల్పడి పోలీసులు హత్యలు చేయడాన్ని ఈ అమానుష హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తూ నాయకులు పొట్టి శ్రీరాములు సర్కిల్లో నిరసనను తెలుపుతూ మాట్లాడడం జరిగినది. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదివాసులు నివసిస్తున్న దండకారణ్యం ప్రాంతంలో సహజ నిక్షేపాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడానికి ఆపరేషన్ కగార్ పేరుతో దాదాపుగా 5 లక్షల మంది పారామిలటరీ సైన్యాన్ని ఉపయోగించి మావోయిస్టులను, ఆదివాసులను ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేయడం జరుగుతుందని, 2026 మార్చి 30 కి దేశంలో మావోయిస్టులను లేకుండా చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడడం జరుగుతున్నది. మోడీ ప్రభుత్వం పాసిస్ట్ పరిపాలను కొనసాగిస్తూ ఉద్యమకారులను తీవ్రంగా అణిచివేయడం జరుగుతున్నది. ఇదే విధానాలను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాష్ట్రంలో ఆపరేషన్ సంభవ్ పేరుతో జీవించే హక్కును , భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాస్తూ బూటకపు ఎన్కౌంటర్లకు సహకరించడం జరుగుతున్నది. ఈ బూటకపు ఎన్కౌంటర్లను ప్రజాస్వామ్యకవాదులు ప్రగతిశీల శక్తులు ఖండిస్తూ తమ నిరసనను తెలపాలని కోరుతున్నామన్నారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్, సిపిఐ పార్టీ నాయకులు అడ్వకేట్ సురేష్, ఏపీ సిఎల్సి జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, ఓపిడిఆర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ నాగరాజు, సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, ముస్లిం మత పెద్ద మాలిక్ బై, ఐఎఫ్టియు పట్టణ కార్యదర్శి రామ్ దాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ తదితరులు మాట్లాడటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు, కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, షేక్షావలి, రఘు, భాష, నారాయణ, విశ్వనాథ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై

# దృష్టి సారించండి

వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా

కుందుర్పి, మేజర్ న్యూస్ : రైతు సమస్యలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని వైఎస్ఆర్సిపి నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు సమస్యలు ఎక్కడవిక్కడే నిలిచిపోయాయని వారి సమస్యలు పరిష్కారం కోరుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆదేశాల మేరకు మండల కేంద్రమైన కుందుర్పిలో సోమవారం ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. వైసీపీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలు వేసిన వైసిపి నాయకులు బ్యాంక్ సర్కిల్, వాల్మీకి సర్కిల్ మీదుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తహాసిల్దార్ కార్యాలయాన్ని చేరుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక చేతికొచ్చిన పంటను నష్టాలకు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం తక్షణమే రైతు సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోతే వైయస్సార్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహాసిల్దార్ ఓబులేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, ఎంపీపీ కమలానాగరాజు, సర్పంచులు మారుతీశ్వరి రామ్మూర్తి, గంగాధర, వరలక్ష్మివెంకటేష్, ప్రభాకర్, హసీనా అత్తావుల్లా, మహాదేవమ్మా, ఎంపీటీసీలు మండల ఉపాధ్యక్షులు, భీమప్ప, మండల రైతు విభాగం అధ్యక్షులు యాలం మంజునాథ్, ఎస్సీ ఎస్సీ తాలూకా అధ్యక్షులు, తిప్పేస్వామి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, నాగలక్ష్మి, మేధా విభాగం అధ్యక్షులు బాబు, కుందుర్పి టౌన్ కన్వీనర్, మల్లికార్జున, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ లింగప్ప, కురుబసంఘం, అధ్యక్షులు, గోపాల్, మాజీ జడ్పిటిసి సభ్యులు, రాజగోపాల్, మాజీ జేఏసీ మండల కన్వీనర్, రాము, జిల్లా ఐటి వింగ్, నరేష్, నాయకులు లచ్చన్న, సుబ్రహ్మణ్యం, రామిరెడ్డి, సీర్ల మంజునాథ్, శ్యామన్న, రొడ్డయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు జరగబోయే "సర్దార్ 150 ఐక్యత మార్చ్" పాదయాత్రకు తరలిరండి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మేరా యువ భారత్ అనంతపురం సంయుక్తంగా సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి ఉత్సవాల భాగంగా సర్దార్ 150 ఐక్యత మార్చ్ పాదయాత్ర ను నేడు (25-11-2025) గుంతకల్లు పట్టణంలో నిర్వహించబోతున్నారు. ఈ సందర్భంగా పాదయాత్ర ప్రచార పోస్టర్లను ఆర్డివో ఏ.బి.వి.ఎస్.బి. శ్రీనివాస్, మై భారత్ ఇంచార్జ్ బిసాటి జీవన్ కుమార్, ఆ నలుగురు సేవా సమితి ఫౌండర్ మంజుల వెంకటేష్ కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశఐక్యత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఈ పాదయాత్రలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పట్టణంలోని బీరప్పగుడి సర్కిల్ నందు జరుగునన్నారు. ఈ కార్యక్రమంలో జయ మారుతి, కేశవ, లింగేశ్వర్, చక్రపాణి, పి సాయికుమార్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు మరిన్ని వివరాలకు మంజుల వెంకటేష్ 9963708401కు సంపాదించాలన్నారు.

## సత్యసాయి బాబా 100వ జన్మదినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వందమంది దివ్యాంగులు, రోగులకు శ్రీ భగవాన్ సత్యసాయి బాబా నూరువ జన్మదిన పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ సత్యసాయి ధ్యానమండలి మహిళా విభాగం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలలో ప్రతిరోజు సాయంకాలం క్రమం తప్పకుండా నిత్య యోగా, ధ్యాన సాధన చేస్తున్న మహిళా యోగసాధకులు అందరు కలిసి అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంబాల తిమ్మారెడ్డి పాటిల్ ఉదయ్ కుమార్ రెడ్డి, సుజాత, రాజ్యలక్ష్మి, మంజు భార్గవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్వైజర్ మేడ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో

**పాల్గొన్న సిడిపిఓ, ఎంఈఓ, నాయకులు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం సిడిపిఓ డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో ఎంఈఓ హరికృష్ణ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా హెచ్ఎం వెంకటప్రసాద్, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున పాల్గొని సూపర్వైజర్ రమాదేవి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సంవత్సరాల పూర్తయిన తర్వాత వివాహ చేసుకోవాలని, 18 సంవత్సరం నిండకముందే పిల్లలకు వివాహాలు చేస్తే వారు అనారోగ్యంకు గురి అవుతారని, పుట్టే పిల్లలు కూడా అనారోగ్యంతో పుడతారని, విద్యార్థులు బాగా చదువుకుంటే తల్లిదండ్రులు కూడా బాగా చదివిస్తారని, ఉద్యోగం వచ్చిన తర్వాత పెళ్లిళ్లు చేసుకుంటే వారికి అవగాహన ఉంటుందన్నారు. తద్వారా మీ తల్లిదండ్రులు పెళ్లి తొందరగా చేయాలన్న ఆసక్తి వారికి రాదన్నారు, మీరు బాల్య వివాహాలను ఎదుర్కోవాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే, 100 డయల్ గానీ, అధికారులు గాని సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# యువత నిజాయితీ, నైతిక విలువలను అలవర్చుకోవాలి

**- ఎస్వీ కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో వక్తలు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ఎస్వి, డిగ్రీ పీజీ కళాశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ వి డిగ్రీ కళాశాలలోని 200మంది విద్యార్థిని, విద్యార్థులకు నైతిక విద్య, విలువలు, సామాజిక స్పృహ, చైతన్యం తదితర అంశాలపై మోటివేషన్ తరగతులు సోమవారం నిర్వహించారు. సమావేశంలో యస్.వి. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి ప్రసాద్ మాట్లాడుతూ భావి భారత పౌరులైన యువత ప్రస్తుత సమాజంలో తమ దైనందిన జీవితాన్ని సక్రమ మార్గంలో గడిపేందుకు...నీతి నిజాయితీ, సమగ్రత, గౌరవం, బాధ్యత , దయ వంటి నైతిక విలువలు మంచి వ్యక్తిత్వానికి నిర్మాణ ఇటుకలు. ఈ విలువలను నేర్చుకోవడం ఆచరించడం ద్వారా, విద్యార్థులు జీవితాంతం వారికి బాగా ఉపయోగపడే సానుకూల వ్యక్తిత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకుంటారని తెలిపారు.సంస్థ చైర్మన్ శీలా జయరామప్ప... మానవత స్వచ్ఛంద సేవా ఆవిర్భావం ఆశయాలు గురించి సవివరంగా తెలియజేసారు. ఈ సంస్థ 2004 సంవత్సరం లో పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో అప్పటి ప్రభుత్వ కాలేజీ లెక్చరర్ రామచంద్ర రెడ్డి నేతృత్వంలో 108 మంది స్థానిక ప్రజానీకం, విద్యార్థులతో ఆవిర్భావం కావడంతో అంతవరకు ఎంతో మంది రోడ్డు ప్రమాదంలో చనిపోవడం, వికలాంగులవ్వడం అనే పరిస్థితుల నుండి ఒక సంవత్సర కాలంలో వందలాది మంది ప్రాణాలను కాపాడ్డం జరిగిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో దాదాపు 140 జిల్లా/తాలూకా/మండల కేంద్రాల్లో శాఖలు ఏర్పాటు చేసి సమాజానికి సేవలు అందిస్తున్నదని తెలిపారు.ప్రధాన వ్యక్త డి. గోవిందరాజులు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్... మనిషి తన జ్ఞానేంద్రియాలను, మెదడు, హృదయం ను పరిశీలనాత్మాకంగా ఉపయోగించు కోవడం వల్ల ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కావన్నారు. ప్రత్యేకించి నేటి తరం యువత పెడదారి పట్టకుండా... తల్లిదండ్రులను, గురువులను , పెద్దలను గౌరవిస్తూ ముఖ్యమైన నైతిక విలువలను తమ జీవితంలో అలవరచుకోవాలన్నారు.రిటైర్డ్ లా ప్రొఫెసర్ పుల్లారెడ్డి..మన భారత దేశ రాజ్యాంగం కల్పించిన హక్కులను, భాద్యతలను సమతుల్యతతో సక్రమంగా పాటిస్తూ, సమాజంలోని ఏ వ్యక్తిని గానీ, వ్యవస్థలను గాని కించపరచకుండా సహనాన్ని కలిగి ఉండాలన్నారు. చివరగా.. సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి వందన సమర్పణ గావిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించేందుకు అవకాశం కల్పించిన కాలేజీ యాజమాన్యానికి ప్రిన్సిపాల్ కి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల ఏవో .శ్రీనాథ్, తెలుగు లెక్చరర్ మురళి, సంస్థ కార్యదర్శి ప్రకాష్, సభ్యులు దివాకర్, ఆదిలక్ష్మి, నాగరాజేశ్వరి, శ్రీరాములు, రాజు,యన్.యస్.యస్ పిఓ జి.ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మన డబ్బులు మన లెక్కలపై అవగాహన ర్యాలీ



కుందుర్పి, మేజర్ న్యూస్ : మహిళా సంఘాల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన డబ్బులు మన లెక్కల కార్యక్రమాన్ని మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించినట్లు ఏపీఎం సర్దార్లతో పేర్కొన్నారు. డిఆర్డిఏ వెలుగు ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు వారి సంఘానికి సంబంధించిన వివరాలు చూసుకొనేందుకు మనడబ్బులు మనలెక్కల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. అందులో భాగంగా మహిళా సంఘాల సభ్యులందరికీ ఈ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వెలుగు కార్యాలయం నుండి ప్రధాన రహదారుల గుండా బ్యాంక్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించిన వెలుగు సిబ్బంది బ్యాంక్ సర్కిల్లో మానవహారం ఏర్పాటు చేశారు. వెలుగు ఏపీఎం సర్దనప్ప మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వంలో మహిళ సంఘ సభ్యులకు పారదర్శంగా ఉండేందుకు, ఏండిఏంఎల్ ( మన డబ్బులు మన లెక్కలు) అనే కొత్త యాప్ సంఘ సభ్యుల కోసం ఏర్పాటు చేసిందని సభ్యులు తమ పొదుపులు, అప్పులు మరియు అప్పునిల్వాలు ఎవరివి వారే ఈ యాప్ ద్వారా చూసుకోవచ్చున్నారు. సీసీలు, గ్రామైక సంఘం లీడర్లు పాల్గొన్నారు.

# కన్నులపండుగగా ఆవుల జాతర



**భక్తులతో కిక్కిరిసిన మహాంతపురం**

కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మహంతపురం గ్రామంలో సోమవారం ఆవుల జాతర కార్యక్రమం కన్నుల పండుగ జరిగింది. ప్రతి సంవత్సరం రెండురోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించే ఆవుల జాతర సోమవారం ప్రారంభమైంది. మొదటిరోజు సోమవారం గ్రామ దేవత దిగోలమ్మ, ఈరన్నస్వామి, చిత్రలింగలేశ్వర, వీరమాసయ్య దేవుళ్లను రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. అనేకమంది మహిళలు స్వామివారికి పూర్ణకుంభాలతో ఊరేగింపుగా వెళ్లి పండ్లు, ఫలహారాలు కొబ్బరికాయలు సమర్పించి వారి మొక్కుబడులను తీర్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగానే కాకుండా కర్ణాటక నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వారి మొక్కుబడులు తీర్చుకొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ జాతర సందర్భంగా అనేకమంది ప్రజలు రావటంతో మహాంతపురం భక్తులతో కిటకిటలాడింది.

# ఎమ్మెల్యే శ్రావణి శ్రీ చొరవతో పి.జలాలపురంకు బస్సు సౌకర్యం

**హర్షం వ్యక్తం చేసిన పి. జలాలపురం గ్రామస్తులు**

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలోని పి.జలాలపురం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు. దాదాపు 4 దశాబ్దాలుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు. ఈ విషయమై పి.జలాలపురం గ్రామస్తులు నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ దృష్టికి ఇటీవల తెచ్చారు.గ్రామానికి బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పందించి అనంతపురం నుండి పెద్దపప్పూరు గ్రామానికి వెళ్లే ఆర్టీసీ బస్సును పి.జలాలపురం గ్రామం మీదుగా నడిపేల చొరవ తీసుకున్నారు. పి.జలాలపురానికి బస్సు సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ బస్సు సౌకర్యం తీసుకొని వచ్చి మహిళలకు,రైతులకు, విద్యార్థులకు రోజు ప్రయాణాన్ని సులువు చేసినందుకు కూటమి ప్రభుత్వనికి,ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ,ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.




# ఉపాధి హామీ సామాజిక తనిఖీపై సమావేశం



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలంలోని ఉపాధి హామీ 19 రౌండ్ సామాజిక తనిఖీపై సోమవారం అన్ని శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశం ఉద్దేశించి ఎంపీడీవో విజయభాస్కర్ మాట్లాడుతూ 2024 -25 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులు సామాజిక తనిఖీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, డి ఆర్ పి, పి ఆర్, ఇంజనీరింగ్, ఉపాధి హామీ సిబ్బంది, ఏపీవో తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నేడే గోవిందవాడలో కోటి సంతకాల సేకరణ

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాన్ని మెట్టు గోవింద రెడ్డి ఆదేశాల మేరకు బొమ్మనహాలు మండలం గోవిందవాడ గ్రామపంచాయతీలో కోటి సంతకాల కార్యక్రమం మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు సుంకలమ్మ గుడి దగ్గర ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు ఎల్ లోకేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి స్టేట్ జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథరెడ్డి హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచు, వైస్ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, అనుబంధం విభాగాల కమిటీ నాయకులు పార్టీ సీనియర్ నాయకులు వైయస్సార్ యూత్ , కార్యకర్తలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి పురుషోత్తం



కంబదూరు, మేజర్ న్యూస్ : మండలంలోని నూతిమడుగు గ్రామంలోని గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి పురుషోత్తం శ్రీకాకుళంలోని అండర్ -14 విభాగం కింద జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ గేమ్స్ నందు పోటీ పడి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ జయప్ప, పీజీకల్ డైరెక్టర్ ప్రభాకర్, ఆ పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించి తదితరులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# నాగలి పట్టిన రైతన్నే... నాగరికతకు చిహ్నం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల అపిలేపల్లి గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం సోమవారం నిర్వహించారు సోమవారం సాయంత్రం అపిలేపల్లిలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయశాఖ అధికారులు రైతుల ఇండ్లకు వెళ్లి, టీడీపీ ప్రభుత్వం అందించిన పథకాలు, రైతుల సంక్షేమం గురించి వివరించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమతి లక్ష్మిదేవి మాట్లాడుతూ రైతులకు టీడీపీ ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరిస్తూ ఎల్లప్పుడూ రైతులకు అందగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, విజయ్ కుమార్ స్థానిక రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ బానుకు ముస్లిం మైనార్టీల ఘన సన్మానం



గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భానుకు గోరంట్ల ముస్లిం మైనార్టీలు మాజీ కో ఆప్షన్ మెంబర్, టిడిపి మైనార్టీ నాయకులు షేక్ అజ్మతుల్లా ఆధ్వర్యంలో వారి స్వగృహం నందు ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో జరిగిన కార్యకర్తలతో సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన డైరెక్టర్ పర్వీన్ భాను షేక్ అజ్మతుల్లా వారి ఇంటిని సందర్శించి తేనేటి విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ నబీ రసూల్, అమానుల్లా,అలీ ఖాన్, షౌకత్, నిజామ్, శ్రీనివాసులు, రఫీక్, అల్లాబకష్, రషీద్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం పర్యా వరణంపై సర్పంచులు, ఎంపీటీసీలకు అవగాహన

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** పచ్చదనాన్ని పర్యావరణం.. పచ్చ దనం కార్యక్రమం పై సోమవారం మండలం లోని సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులకు మూడు రోజులు శిక్షణ తరగ తులు నిర్వహించ బడనని ఎంపీడీవో పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25వ తేదీన గ్రామ సర్పంచులు, ఎంపీ టీసీలు పాల్గొనాలని సూచించారు. 26న గ్రీన్ అండ్ శుభ్రత పరిశుభ్రత సిబ్బంది పాల్గొనాలని తెలిపారు. 28వ తేదీన గ్రామ స్వయం సహాయక సభ్యులు ఈవో ఈవో లీడర్లు పాల్గొనాలని తెలిపా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి, సీనియర్ అసిస్టెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నమీకోసం ఇంటింటా ప్రచారం



**నల్లమాడ, మేజర్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు చేకూర్చిన తదితర సంక్షేమ పథకాల విషయాలపై రైతన్న మీకోసం ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు అబ్దుల్ ఆక్, మండల అభివృద్ధి అధికారి. శ్రీనివాసులు, ఏఈఓ రంగాచారి,ఎంపీఈవో రాధ, మహేష్, వీఆర్వో పాపారాయుడు, విఏ ఏ లు. వీ. హెచ్.ఏలు. వి ఎస్ ఏ లు తదితరులు నల్లమాడ లోనే ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏడు రోజుల పాటు నిర్వహించి నట్లు తెలిపారు రవి. 2025- 26 సంవత్సరం, ఖరీఫ్.. 2026- 27వ సంవత్సరం కార్యాచరణ ప్రణాళిక పై రైతు భరోసా కేంద్రాల వర్క్ షాప్ లో వివరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు, అధ్యక్షుడు గడ్డం రమణారెడ్డి , బుట్టి నాగభూషణం నాయుడు, శివారెడ్డి, పలువురు రైతులు నాయకులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం



**తనకల్లు, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు పంచ సూత్రాలు, వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించేందుకు సోమవారం మండలంలోని తనకల్లు, బాలసముద్రం, చీకటిమానిపల్లి, బొంతల పల్లి, కోటపల్లి, రైతు సేవా కేంద్రాలతో పాటు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించినట్లు ఏవో భారతి తెలిపారు. సహజ వ్యవసాయం తో ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుదల కోసం ప్రకృతి వ్యవసాయాన్ని కొనసాగించాలన్నారు. డ్రిప్ సేద్యం, పశుసంవర్ధక శాఖ పథకాలపై సూచనలు ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతాంగ అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తోందని, వరుసగా 2 సార్లు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ద్వారా రైతులకు 7,000 రూపాయలు చొప్పున అందించడంతోపాటు సబ్సిడీపై ప్రత్యామ్నాయ పంట విత్తనాలు అందించడం పట్ల,హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలతో మండలం లోని చెరువులకు నీరు నింపడంతో పాటు సిజి ప్రాజెక్టు నీటితో నిండడం వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోంపాలెం నాగభూషణం, మాజీ సర్పంచ్ గోవిందు, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, మల్లె పూలు రవి, అగ్రికల్చర్ అధికారి కృష్ణవేణి, జేఈ అమర్నాథ్, వెటర్నరీ కృష్ణవేణి, వీఆర్వో మనోహర, గంగాధర, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం వారోత్సవాలు



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని గాండ్ల పెంట, వేపరాల గ్రామాల నందు రైతన్న మీకోసం వారోత్సవాలు సోమవారం పెద్ద ఎత్తున ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ సూత్రాలు నీటి భద్రత,డిమాండ్ ఆధారిత వ్యవసాయం, వ్యవసాయ సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్, ప్రభుత్వ పాత్రను వివరించడం వంటి సూత్రాలు నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, తహశీల్దార్ బి. బాబురావు, ఎంపీడీఓ రామకృష్ణ, మండల వ్యవసాయ శాఖ అధికారి షాదాబ్, మండల పశు వైద్య శాఖ అధికారి చెన్నకేశవులు నాయక్, అక్రమ్ భాష, ఐ టిడిపి సూర్య శేఖర్ రెడ్డి, పవన్ కుమార్, ఐ టి డి పి కో కన్వీనర్ నాగరాజు, రెవెన్యూ, పశు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై డిప్యూటీ తహసిల్దార్‌కు సిపిఎం నాయకుల వినతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల నూతనంగా పింఛన్ల కోసం దరఖాస్తు విషయమై గత 10 రోజుల క్రితం నమోదు చేసుకోవాలని పేపర్ ప్రకటనల ద్వారా ఉత్తర్వులు ఇచ్చింది. అయితే వికలాంగులు అర్హులైన వారు దరఖాస్తు కోసం గ్రామ సచివాలయాల దగ్గర కు వెళితే వెబ్సైట్ ఓపెన్ కావడం లేదని సంబంధిత సచివాలయ సిబ్బంది పేర్కొంటున్నారని. ఇప్పటికీ ఇంతవరకు ఒక్క దరఖాస్తు కూడా నమోదు చేసుకోవడం సాధ్యం కాలేదు. అదే విధంగా సోమందేపల్లి మండల కేంద్రంలో లక్షలాది రూపాయలు ప్రభుత్వ నిధులను కేటాయించి నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులకు ఉపయోగ రంగా లేకుండా వృధాగా పడి ఉంది. ప్రజాసంఘాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మాత్రమే నాలుగైదు రోజులుగా ఆర్టీసీ సిబ్బంది బస్టాండ్ వద్ద బస్సులు నిలపడం జరుగుతున్నదని, తరువాత అదేవిధంగా వృధాగా ఉంటుంది. వందలాది మంది ప్రయాణికులు పెద్దమ్మ గుడి బస్టాండ్ సర్కిల్ నందు కూర్చోవడానికి లేకుండా వృద్ధులు , చిన్నపిల్లలు , వికలాంగులు , గర్భవతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పై సమస్యలపై సోమవారం సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ రెడ్డిశేఖర్ కి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మాబు, కొండ వెంకటేశులు , ఈడిగ నాగరాజు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న , బెస్త కిష్టప్ప , కల్లు గీత కార్మిక సంఘం మండల నాయకులు రామకృష్ణ , భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణం , చేనేత కార్మిక సంఘం మండల నాయకులు జింకా నాగరాజు ,సంజీవప్ప , కుమ్మరి కిష్టప్ప , మాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ పనులు



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వడ్డెర్ల సంఘ ప్రజలు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కోసం గేట్ పక్కన వడ్డే ఓబన్న విగ్రహం ఆవిష్కరణ చేయాలని మండలంలో ఉన్న వడ్డెర్లంతా చంద రూపంలో విరాళాల రూపంలో స్వచ్ఛందంగా వడ్డెరలు ముందుకు వచ్చి వడ్డే ఓబన్న విగ్రహానికి విరాళాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం నాయకులు వడ్డెర సంఘం అధ్యక్షులు దొనకొండ వెంకటరమణ మాట్లాడుతూ వడ్డే ఓబన్న స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర కులానికి వన్నె తెచ్చిన మహావీరుడు, ఆయన చేసిన త్యాగాలు మరువలేనివి, వడ్డెర్లు శ్రమజీవులు విద్యలో ఎనుకబడి నవారు, ఆర్థికంగా ఎదగాలంటే విద్య ఎంతైనా అవసరమని మన పిల్లల్ని కూడా ఉన్నతమైన చదువులు, చదివించి వడ్డెరలు కూడా డాక్టర్లు, ఇంజనీర్లు, టీచర్లు కావాలని దొనకొండ వెంకట రమణ కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల సంఘం మాజీ మండల అధ్యక్షుడు వడ్డెర సంఘం నాయకులు రెడ్డివారిపల్లి అమర, గాజులపల్లి తిరుపాలు, తనకంటపల్లి జయరాం , కిష్టప్ప, పి ఆర్ పి.రమణ , ఎం గంగులప్ప, కే. శివప్ప, శీనా, శ్రీ రాములు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు

## దాతలు... గీత కార్మికున్ని ఆదుకోరూ..

### చెట్టుపై నుంచి పడి అపస్మారక స్థితిలోకి

### ఆపరేషన్ కు దాదాపు రూ. 4 లక్షల వరకు ఖర్చు

### 10 రోజులుగా వెంటిలేటర్ పైనే చికిత్సలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** చేతికష్టంతో తరతరాల వంశపార్యంగా వస్తున్న కుల వృత్తి నే నమ్ముకొని కుటుంబానికి అండగా ఉంటూ జీవనం సాగిస్తున్న ఆ గీత కార్మికుడిని విధి వంచించింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధిలోని ఎస్. ములకలపల్లి పంచాయతీ తిరుమరదేవరపల్లికి చెందిన కల్లుగీత కార్మికుడు ఆంజనేయులుది. వృత్తిలో భాగంగా 12 రోజుల కిందట చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందకి పడ్డాడు. వారి సమీప బంధువులు గమనించి మెరుగైన వైద్యం కోసం తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి యందు చేర్పించారు. తలకు సంబంధించిన చికిత్స కోసం దాదాపు మూడు లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపినట్లు గీత కల్లు కార్మికుని భార్య వేదవతి కన్నీటి పర్యంతమయ్యారు. కులవృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు. 10 రోజులు నుండి స్విమ్స్ లోని అబ్జర్వేషన్ లో ఉన్నారని, తన భర్త చికిత్స కోసం దాదాపు రూ. 4 లక్షల వరకు ఖర్చు అవుతుందని, దాతలు ఆదుకొని తమ కుటుంబానికి అండగా నిలవాలని వేడుకుంటున్నారు. రిక్కాడితే కానీ డొక్కా డని కుటుంబానికి దాతలు దయ తలచి సాయంమందించి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు. ఫోన్ పై నెంబర్ 9989136924(వేదవతి ) తమకు తోచినంత సాయంను దాతలు అందించే ఆదుకోవాలని వారి కుటుంబం వేడుకుంటుంది.

UPI ID: anjineyulu.e2@ybl

## రైతన్న మీకోసం కార్య క్రమం

**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలో అన్ని రైతుసేవా కేంద్రాలలో రైతన్న మీకోసం అనే కార్యక్రమం సోమవారం వ్యవ సాయ అధికారి వెంకటరమణాచారి ఆదేశాల మేరకు అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది నిర్వహిం చారు. రైతులను ప్రత్యక్షముగా కలిసి వారితో ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశం వివరించి ,ముఖాముఖి చర్చ నిర్వ హించడం జరుగింది. ఈ కార్యక్రమం లో రైతు సేవా కేంద్రం యాప్ ద్వారా రైతు లకు మార్కెటింగ్ అమ్మకాల ధరలు వివరాలు, వాతా వరణం ముందస్తు సమాచారం, అను బంధ శాఖల సభ్యులు వివరాలు, ఈ ద్వారా తెలుసుకోవచ్చని ఏవో వెంకటరమణాచారి తెలిపారు. ఈ కార్య క్రమంలో చీకరేవుల పల్లి యు. భాస్కర్ రెడ్డి ,సచివాలయం సిబ్బంది, ప్రజలు, అనుబంధ సంఘాల సిబ్బందిని , ప్రజా ప్రతి నిధులు, రైతులు, పాల్గొన్నారు.



## ప్రపంచ అంధుల మహిళల క్రికెట్ టోర్నమెంట్ లో భారత జట్టు విజయం



**మడకశిర, మేజర్ న్యూస్ :** శ్రీలంకలోని కొలంబో పట్టణంలో నిర్వహించిన ప్రపంచ అంధ మహిళల క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్లో సోమవారం భారత విజయం సాధించడం పట్ల అభిమన్యు సాంస్కృతిక సంగం సెక్రటరీ నాగేంద్ర ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన భారత జట్టు మహిళ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచ కప్ మహిళ అందుల క్రికెట్ టోర్నమెంట్ లో మన భారత మహిళల అందుల జట్టు ఫైనల్ లో విజయం సాధించడం భారతదేశం గర్వించదగ్గ విషయం అన్నారు. జట్టుకు కెప్టెన్ అయిన దీపిక మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం తంబాలహట్టి గ్రామానికి చెందిన మహిళ కావడం నియోజకవర్గానికి గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు ఎన్నో సాధించి మన మడకశిరకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన ఆకాంక్షించారు.

## పేదింటి బిడ్డ నెట్ బాల్ లో దిట్ట



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఓ పేదింటి బిడ్డ నెట్ బాల్ లో జాతీయస్థాయి క్రీడలకు ఎన్నికైన విద్యార్థిని.. మండల పరిధిలోని సోమలాపురం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని దాసప్ప గారి పూజ రాష్ట్ర స్థాయి నుంచి దాసప్ప గారిజాతీయస్థాయి నెట్ బాల్ అండర్ -19 69వ ఎస్.జి.ఎఫ్ పోటీలలో రాణించింది.. ఈ సందర్భంగా తెదేపా పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి విద్యార్థిని పూజ ను సోమవారం అభినందించారు.. ఈ నేపథ్యంలో మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేదింటి బిడ్డ జాతీయస్థాయి క్రీడల్లో రావడం అభినందనీయమని, జాతీయస్థాయిలో కూడా రాణించి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.. దొడగట్ట మాజీ సర్పంచ్ రామాంజనేయులు విద్యార్థిని తండ్రి హనుమయ్య పాల్గొన్నారు..

## కాదలూరు లో రైతన్న మీకోసం కార్యక్రమం




**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రైతులకు ఏ ఏ పరికరాలు కావాలో :" రైతన్న మీకోసం కార్యక్రమాన్ని " పై రైతులకు అవగాహన కల్పించిన పార్టీ మండల అధ్యక్షులు కాదలూరు మోహన్ రెడ్డి... ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతన్నలకు ఏ ఏ పనిముట్లు కావాలో ఇంటింటికి వెళ్లి రైతులకు తెలియజేయడమే రైతన్న మీకోసం కార్యక్రమమని అన్నారు.. ఇందులో ముఖ్యంగా నీటి భద్రత, ఆధారిత పంటను అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు తెలిపిన వాటిపై రైతులుకి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.. ప్రభుత్వం నుంచి వస్తున్న పనిముట్లను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.. మాజీ సర్పంచ్ దొడగట్ట రామాంజనేయులు, వీరారెడ్డి, మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

## రైతన్న సంక్షేమమే టిడిపి లక్ష్యం...
## మండల కన్వీనర్ కాలవ సన్నన్న.



**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు మండలం లో 75 వీరాపురం గ్రామంలో సోమవారం వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుమ్మగట్ట మండల కన్వీనర్ కాలువ సన్నన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కన్వీనర్ కాలవ సన్నన్న మాట్లాడుతూ రైతులు పెట్టుబడి తగ్గించుకొని దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకొని దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అన్నదాత సుఖీభవ కూడా రెండవ విడతా కూడా రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఆంజనేయులు,మాజీ కన్వీనర్ గిరి మల్లప్ప గ్రామ సర్పంచ్ నాగరాజు ఎంపీఈఓ తిప్పేస్వామి గ్రామ రైతులు నాయకులు సత్యనారాయణ , తిప్పేరుద్ర,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉప్పర సగర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ను కలిసిన జనసేన రమేష్



**పరిగి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం పుట్టగుర్లపల్లి గ్రామానికి చెందిన జనసేన జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు ఉప్పర రమేష్ ఇటీవలే ఉప్పర సగర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మణిప్రియ గారిని ఆదివారం సాధార%శీ%గా ఇంటికి ఆహ్వానించి మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛ%శీ% అందించి శాలువ కప్పి సన్మానించారు. మణి ప్రియా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సంప్రదాయేతర రాజకీయాల ద్వారా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక అపూర్వ ఘట్టానికి ఆద్యుడయ్యాడు. భిన్న ధ్రువాలుగా ఉన్న సామాజిక శక్తుల్ని ఒక్క తాటి మీదకి తెచ్చి కొత్త రాజకీయాలకి తేర లేపాడు. ఆవేశాలు, ఉద్వేగాల కంటే రాజకీయాల్లో ఆచరణాత్మకమైన అడుగులు ఎంత ముఖ్యమో నిరూపించాడు అని ఈ సందర్భంగా తెలిపారు.

# న్యాయం కోసం పాడి రైతు పడికాపులు



**ముదిగుబ్బ ,మేజర్ న్యూస్ :** విద్యుత్ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా వేల రూపాయలు విలువచేసే పాడి ఆవు మృతి చెందడంతో న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించిన ఫలితం లేకుండా పోయిందని బాధిత రైతు వాపోయారు. గ్రామస్తులు బాధిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కొడవండ్ల పల్లి సమీపాన గత ఆరు నెలల క్రితం బ్రిడ్జి నిర్మాణం కొరకు కార్మికులకు తాత్కాలిక గుడారాలు వేసి వాటికి విద్యుత్ సౌకర్యం కల్పించారు. పనుల అనంతరం కూలీలు వెళ్లిపోయిన అక్కడ ఏర్పాటు చేసిన విద్యుత్ వైరును తొలగించకపోవడంతో ఆదివారం స్థానిక గ్రామానికి చెందిన అంకే కుల్లాయప్ప అనే రైతు రైతుకు చెందిన సుమారు రూ.90 వేల విలువ చేసే జెర్సీ ఆవు మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి ఉన్న విద్యుత్ వైరును నోటితో తాకడం తో విద్యుత్ షాకుకు గురై మృతి చెందింద న్నారు. ఆవును రక్షించే ప్రయత్నంలో రైతు భార్య సైతం స్వల్పంగా గాయప డిందన్నారు. పాడి ఆవును కోల్పోయిన రైతన్న తనకు న్యాయం చేయాలంటూ ఆదివారమే ముదిగుబ్బ పోలీ సులకు ఆశ్రయించడం జరిగింది. కాంట్రాక్టర్ తో మాట్లాడి బాధిత రైతుకు నష్టపరిహారం అందిస్తామని పోలీసులు తెలిపా రని, కానీ సంబంధిత కాంట్రాక్టర్ స్పందించక నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఏదేని ప్రభుత్వ పరిహారం పొందాలన్నా మృతి చెందిన ఆవుకు పోస్టుమార్టం చేయాల్సి ఉండగా పోలీసులు ఫిర్యాదు వస్తే పోస్టుమార్టం చేస్తామని పశు వైద్యాధికారులు తెలిపారన్నారు. సంఘటన జరిగి రెండు రోజులు కావడంతో కళేబరం దెబ్బతినే ప్రమాదం ఉందని బాధ్యత రైతులు భయాందోళనలు వ్యక్తం చేశారు. తమ జీవనోపాధి అయిన పాడి ఆవు మృతి చెందడంతో జీవనాధారం కోల్పోయామని, తమకు న్యాయం జరిగేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత రైతు వాపోయారు.

## ప్రేమించిన యువతి కోసం గొంతు కోసుకున్న ప్రేమికుడు



**గుడిబండ మేజర్ న్యూస్:-** మండల కేంద్రంలో పశువుల సంత (మార్కెట్) పరిసరాల లో అత్యఘటన చేసుకున్నాడు గుడిబండ మండలంలోని మోపురుగుండు గ్రామానికి చెందిన రామాంజి గొంతు కోసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గుడిబండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హిరేతుర్పి గ్రామానికి చెందిన మౌనిక అనే అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. ప్రేమించి పెళ్లి చేసుకోవడం కోసం పెద్దల సమక్షంలో డిసెంబర్ మొదటి వారంలో వివాహం చేయాలని నిర్ణయించారు. ప్రాణంగా ప్రేమించిన అమ్మాయి కోసం తన సంపాదనలో బంగారు గొలుసు కూడా చేయించాడు.కానీ ఇక్కడే మొదలైంది అసలైన కథ....అమ్మాయి కర్ణాటక రాష్ట్రం పావగడ ప్రాంతానికి చెందిన మరొక అబ్బాయితో ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయింది. విషయం తెలుసుకున్న యువకుడు తాను ప్రాణంగా ప్రేమించిన అమ్మాయి నన్ను కాదని మరొకరితో వెళ్లిపోయి నన్ను మోసం చేసిందని జీవితంపై విరక్తి చెందిన యువకుడు కత్తితో తన గొంతు కోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో స్థానికులు గమనించి గుడిబండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. అనంతరం విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.పరిస్థితి విషమించడంతో హుటాహుటిన ప్రైవేట్ వాహనంలో మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అక్కడి డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ అంబులెన్స్ లో బెంగళూరుకు తరలించినట్లు ఏఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువతీ తల్లిదండ్రులు తన కుమార్తె కనబడడం లేదని ఉదయం 10 సమయంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి రెండు మూడు గంటలలోపే యువకుడు జీవితం పై విరక్తి చెంది గొంతు కోసుకున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలు దర్యాప్తు చేసి తెలియజేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవతో రైతన్నల కళ్ళల్లో ఆనందం..



**మడకశిర రూరల్ న్యూస్:** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు దేశానికి వెన్నెముకగా నిలిచిన రైతన్నలకు అండగా నిలుస్తూ..పీఎం కిసాన్,మరియు అన్నదాత సుఖీభవ,నగదు రైతన్నల ఖాతాల్లోకి జమ కావడంతో సత్యసాయి జిల్లా గౌడనహల్లి, పంచాయతీలోని రైతన్నలు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ..ప్రధానమంత్రికి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ మంత్రి,పవన్ కళ్యాణ్ లకు పాలాభిషేకం నిర్వహించారు.అనంతరం రైతు సేవ కేంద్రం అధికారులు కూటమి నాయకుల ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించి రైతులకు సంబంధించిన సబ్సిడీ అన్నదాత సుఖీభవ తదితర పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా రైతన్నలు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ కన్వీనర్ మురళి సింగిల్ విండో డైరెక్టర్ నరసింహప్ప,పార్టీ అధ్యక్షులు తిమ్మప్ప,మాజీ కో ఆప్షన్ మెంబర్,అశ్వత్ నారాయణ,ఆయా కట్టు ప్రెసిడెంట్ కిష్టప్ప,డీలర్ హనుమంతు,కో కన్వీనర్,సత్యనారాయణ,మాజీ డీలర్లు,ఈరమాలే గౌడు,జనసేన ఐటీ వింగ్ కోఆర్డినేటర్, ప్రసాద్,మాజీ సర్పంచ్ సోమశేఖర్, గోపాలప్ప,శివలింగప్ప రామాంజనేయులు,తెదేపా నాయకులు చిన్న నరసింహప్ప,నాగరాజు,శ్రీనివాసులు,చంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు



వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షుడు

నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని నూతనదంపతులను ఆశీర్వదించారు. ఆదివారం ఆయన ఆ సేవాసమితి ఉపాధ్యక్షుడు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మిత్రులతో కలిసి మల్లాపురం సమీపంలోని విక్రమలై లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జరిగిన తిప్పే స్వామి గోవిందమ్మ దంపతుల ఆహ్వానం మేరకు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులు శృతి, శివకుమార్ లను ఆశీర్వదించారు. పెద్ద వన్నూరప్ప, వన్నమ్మ దంపతుల ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణంలోని భంభం స్వామి ఆశ్రమంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు గవిప్రకాష్, విద్యశ్రీ, బేబీ లను ఆశీర్వదించారు. శివానంద, లక్ష్మీదేవి దంపతుల ఆహ్వానం మేరకు గుమ్మగట్ట మండలం గలగల గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు లక్ష్మీపతి, లలితజ్యోతిలను ఆశీర్వదించారు. రాయదుర్గం పట్టణానికి చెందిన రామాంజనేయులు, జానకి దంపతుల ఆహ్వానం మేరకు రాయదుర్గం మండల పరిధిలోని 74 ఉడేగోళం మద్దామేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని భావని, నవీన్ లను ఆశీర్వదించారు. సంజీవప్ప, శివమ్మ దంపతుల ఆహ్వానం మేరకు డి.హిరెహాళ్ మండలం మురడి ఆంజనేయ స్వామి దేవస్థానం కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు హనుమంత, కవిత లను ఆశీర్వదించి ఆశీస్సులు అందించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్ధలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, మిత్రులు న్యాయవాది సూర్యజాన్సన్, పైగేరి హమాలి యూనియన్ అధ్యక్షుడు కురుబ గురుమాల్ శ్రీనివాసులు, విశ్రాంతి ఉద్యోగి గొల్లగోపాల్ పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం వారోత్సవాల్లో రైతన్న ఇంటివద్దకే వ్యవసాయ ఫలాలు

### వ్యవసాయ అధికారి తిమ్మప్ప



**మడకశిర రూరల్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం వారోత్సవాలలో భాగంగా..నవంబర్ 24వ తేదీ నుండి 29 వరకు ప్రతి రైతు సేవ కేంద్రంలో రైతన్న మీకోసం వారోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా..మడకశిర మండలం కళుౢమరి,పంచాయతీలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి,ఆదేశాల మేరకు రైతన్న మీకోసం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి తిమ్మప్ప,మాట్లాడుతూ..మండలంలోని ప్రతి రైతు ఇంటి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి పంచ సూత్రాల సందేశము రైతులకు అందజేస్తామని తెలియజేశారు.ఇందులో భాగంగా రైతులకు నీటి వినియోగ ఆవశ్యకత, డిమాండ్ ఆధారంగా పంటల సాగు,చిరుధాన్యాల సాగు ప్రోత్సహించడం, వ్యవసాయంలో నూతన సాంకేతిక పద్ధతులను పాటించడం,ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించేలాగా రైతులకు అవగాహన కల్పించేఅటువంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది.ఎస్సీ,ఎస్టీ,రైతులకు సబ్సిడీతో డ్రిప్పు,మరియు స్ప్రింక్లర్ పరికరాల పంపిణీ,మరియు పది ఎకరాల లోపు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీతో పంపిణీ వంటి కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించడం.లాంటి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు, కల్లుమరి,నాగరాజు,రైతు సేవ కేంద్రం సిబ్బంది,వీఆర్వో,సచివాలయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయం సిబ్బంది రైతులు తెదేపా నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రైతులకు ఉలువలు పంపిణీ

**గుడిబండ మేజర్ న్యూస్ :-** గుడిబండ మండలం మద్దనకుంట గ్రామం మరియు మందలపల్లి గ్రామం లో ఉలవలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు మందలపల్లి లో సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, నాయకులు రైతులు పాల్గొన్నారు మరియు మద్దనకుంట గ్రామం లో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప డైరెక్టర్ ప్రకాష్ షబ్బీర్ అన్న, వ్యవసాయ అధికారులు స్థానిక ముఖ్యనాయకులు రైతులు పాల్గొన్నారు

## గుడిబండ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో క్యాంప్




**గుడిబండ మేజర్ న్యూస్ :-** ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో సోమవారం మండల లోని మందలపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ యశ్వంత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడిబండ సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప హాజరయ్యారు ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు గ్రామ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛభారత్ నిర్వహించారు వయోజన విద్య,అంటూ వ్యాధులు ప్రబలకుండా, అరికట్టే విధానాలను తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ %ూ ా% శివ శంకర్ గ్రామ సర్పంచ్ అశ్వత్ నారాయణ పంచాయతీ కార్యదర్శి రమాదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మల్లికార్జున అధ్యాపకులు రాందాస్ నాయక్ మురళీకృష్ణ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా హిదాయతుల్లా



**అమరాపురం మేజర్ న్యూస్, నవంబర్24:** తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కష్టపడినందుకే తనను గుర్తించి మడకశిర నియోజకవర్గం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులుగా అధిష్టానం నియమించిందని మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు అమరాపురం గ్రామానికి చెందిన ఇధాయతుల్లా(హిద్దు) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఎంపీ పార్థసారథి, శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి పదవి రావడానికి కృషి చేసినట్లు తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి పార్టీ అభివృద్ధికి పాటుపడతానని ఇదాయతుల్ల తెలిపారు. మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, తాలూకా బి సి సెల్ అధ్యక్షులు విఎస్.మారుతి ప్రసాద్ , సింగల్ విండో డైరెక్టర్ దాదు, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప తదితర స్థానిక నాయకులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పద్ధతి మార్చుకోరు

### శానిటేషన్ కాంట్రాక్టర్ పై ఎందుకంత ప్రేమ

### మామూళ్ల మత్తులో అధికారులు

### రోగుల ప్రాణాలు అంటే లెక్క లేదు....

### శానిటేషన్ అస్తవ్యస్తం





**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 24:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి దానికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రస్తుతం డంపింగ్ యార్డులుగా మారిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త కాంట్రాక్టర్కు వాటి శానిటేషన్ బాధ్యతలను అప్పగించారు. ఇటు కార్మికులను తొలగించడం వారి స్థానంలో నూతన వర్కర్లను నియమించుకునేందుకు లక్ష కొట్టు పోస్ట్ పట్టు అనే విధానంతో ముందుకు వెళుతున్న నూతన కాంట్రాక్టర్ వ్యవహారం శానిటేషన్ పై దృష్టి పెట్టకుండా కేవలం వచ్చే ఆదాయం పైనే ప్రధానంగా పూర్తిస్థాయిలో తన విధానాన్ని కేంద్రీకరించారు. దీంతో ఇటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శానిటేషన్ వ్యవహారం దౌర్భాగ్యంగా తయారైంది. ఏకంగా ఎక్కడ చూసినా చెత్త కుప్పలుగా మారిపోయాయి. పేద ప్రజల రోగుల బాధలు ఏమాత్రం పట్టని సదరు కాంట్రాక్టర్ తన ఇష్టమైన వ్యవహారంతో వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. గత కొద్ది రోజుల నుంచి నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురిస్తున్న వారిలో మాత్రం ఏమాత్రం మార్పు రావడం లేదు. కనీసం వారిపై చర్యలు తీసుకునేందుకు అధికార యంత్రాంగం నోర్లు పూర్తిగా మూసుకుపోయాయని విమర్శిస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం నూతన కాంట్రాక్టర్ అందించిన మామూళ్ల మత్తులో తూగుతూ అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేని దౌర్భాగ్యం వారికి నెలకొంది. దీనికి తోడు కొత్తగా నియమించుకున్న వారి నియామకాలలో కూడా వీరికి వాటా అందిందని దాంతో వారు ఏ మత్రం నోరు మెదపకుండా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు.

**పర్యవేక్షణ గాలికొదలేశారు....** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం గాడిలో పడాలంటే ప్రధానంగా పర్యవేక్షణ ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సూపరింటెండెంట్ అదనంగా ఇద్దరు ఆర్ఎంవోలు ఒక అడ్మినిస్ట్రేటర్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రభుత్వ జీతాలతో పనిచేస్తున్న వారు ఏమాత్రం పర్యవేక్షణను చేయడం లేదని విమర్శలు ఉన్నాయి. కనీసం ఆసుపత్రిలో ఏమి జరుగుతుందో తెలుసుకోలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో వారు ఉన్నారు. కేవలం వచ్చామా వెళ్ళామా అంత తప్పితే వారు చేసింది ఏమీ లేదు అంటూ వారిపై తీవ్రంగా విమర్శిస్తున్నారు. అసలు ఆసుపత్రి ప్రాంగణంలో ఏనాడూ కూడా వారు పర్యవేక్షణ చేయలేని పరిస్థితి ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. శానిటేషన్ వ్యవహారం రోజురోజుకు దిగజారిపోతున్న వారు ఏమాత్రం పట్టించుకోకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సదరు కాంట్రాక్టర్ తో వీరు కుమ్మక్కు అవడం వల్లనే ఇలాంటి పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. కేవలం తమ స్వార్థ ప్రయోజనాలతో ఆసుపత్రిని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మెలవాయి పంచాయతీలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహణ..



**మడకశిర రూరల్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నవంబర్,24 నుండి రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభమైంది.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యవసాయ శాఖ ఏడు రోజులు 24 నుండి 29 వరకు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా.. సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,ఆదేశాల మేరకు మడకశిర మండలం మెలవాయి గ్రామపంచాయతీలో కుంచిటిగ,వక్కలిగ, కార్పొరేషన్ చైర్మన్,ఎన్, లక్ష్మీనారాయణ,,పాల్గొని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రైతులకు సంప్రదాయంగా వస్తున్న పంటల సాగును కాకుండా నూతన లాభదాయకమైన పంటల వైపు అడుగులు వేసేలా మార్కెట్ ధరలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దానికి అనుగుణంగా పంట మార్పిడి చేసుకునే విధానంపై మరియు పంటలకు పంట సాగులో ఎరువులు పురుగుమందులు వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరించేలా మరియు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ సంక్షేమ పథకాల విషయాల గురించి రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం రైతన్నల ప్రతి గడప గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కుంచిటిగా వక్కలిగ,కార్పొరేషన్ చైర్మన్,లక్ష్మీనారాయణ తో పాటు మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్,తెదేపా శాశ్వత సభ్యులు,వెంకట సుబ్బారెడ్డి,మరియు తెదేపా పార్టీ నాయకులు కార్యకర్తలు డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉలవలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 24: మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రాలలో రైతులకు ఉలువలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి రైతు సంక్షేమానికి పథకాలు అన్నదాత సుఖీభవ, పీఎం కిస్ మీకు అందుతున్నాయా లేదా అని రైతులను మరియు మార్కెట్ సౌకర్యం రైతులు పండించినటువంటి పంటను ఏ ప్రాంతానికి తీసుకో వెళుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కన్వీనర్ కృష్ణమూర్తి, తాలూకా బిసి విభాగం అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి నరసింహ మూర్తి, సింగల్ విండో డైరెక్టర్ దాదు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, హలుకూరు శ్రీనప్ప, వలస పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, బసవన్నపల్లి శివకుమార్, గురు సిద్ధప్ప, మీసేవ నిర్వాహకుడు నిరంజన్, మండల వ్యవసాయ అధికారి మంజునాథ్, మదన కుంట రఘు, చిట్నడుకు నాగరాజ్ యాదవ్, గోడంకుంట నాగరాజు, మండల డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, కో క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, ఎంపీడీవో రామారావు, ఏపీఎం ముత్యాలప్ప, గోపాల్, మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా కలెక్టర్ ఎమ్మార్పీఎస్ నాయకుల విన్నపం

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** రాయదుర్గం లేబర్ సమస్యలపై మాట్లాడుతూ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి గోవిందు రాయదుర్గం తాలూకా అధ్యక్షులు ఎం సి వన్నూరు స్వామి రాయదుర్గం పట్టణంలోని లేబర్ కార్యాలయంలో అధికారి ఎప్పుడు వస్తారో తెలియదు ఎప్పుడు పోతారో తెలియదు ఇక్కడ లేబర్స్ గుర్తింపు కార్డు పొందినవారు నియోజకవర్గ వ్యాప్తంగా అనేకసార్లు లేబర్ కార్యాలయం చుట్టూ వచ్చి వాళ్ల సమస్యలు చెప్పుకునే అందుకు విలువ లేకుండా ఉంటుంది ఎందుకంటే ఆ కార్యాలయం ఎప్పుడు మూతపడి ఉంటుంద ఏ ల్ ఓ లేబర్ కార్యాలయానికి రాకుండా నిత్యం క్యాంపు అంటుంటారు ఆయన ఆదాయం కోసం నియోజకవర్గ అన్ని మండలాలు తిరిగి ఆయన స్వగ్రామమైన కల్యాణదుర్గానికి వెళ్ళిపోతుంటారు కానీ ఇక్కడ వచ్చే సంబంధిత కార్మికులు వారి ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి అక్కడ కార్యాలయంలో ఒక ఆమె ఉంటుంది ఆమె ఎప్పుడూ అడిగినా కూడా ఇప్పుడే వచ్చి వెళ్ళాడు అని చెబుతుంది లేబర్ అధికారి ఏ ఎల్ ఓ చర్యలు తీసుకొని నిరంతరం కార్యాలయంలో ఉండే విధంగా చూడాలని విన్నవించు కుంటున్నాం. చర్యలు తీసుకోవాలని మనవి చేసుకుంటూ ఎమ్మార్పీఎస్. నాయకులు తెలియజేశారు.

## టీచర్ కౌసల్యను సన్మానించిన మండల కన్వీనర్ కాలవ సన్నన్న



**గుమ్మగట్ట ,మెజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వ విద్య. ఐటీ శాఖలా మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం గలగల గ్రామపంచాయతీ పైదొడ్డి గ్రామంలో. ఎం పీ పి ఎస్ సెకండరీ గ్రేడ్ స్కూల్ టీచర్ కౌసల్య . విద్య బోధన చూసి మన నారా లోకేష్ కౌసల్య ప్రశంసలు కురిపించారు. మరియు రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు ప్రశంసించారు. గుమ్మగట్ట మండల్ కన్వీనర్ కాలువ సన్నన్న గలగల గ్రామానికి విచ్చేసి కౌసల్యనీ సన్మానం చేసి అభినందనలు తెలియజేశాడు.. అలాగే ఆమె అడిగిన సమస్యలను. తెలుసుకున్నాను తెలుసుకున్నారు కచ్చితంగా పరిష్కరిస్తామని భరోసా కల్పించడం జరిగింది ఇందులో గలగల ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం. లీడర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఎన్టియుసి తాలూకా ఉపాధ్యక్షుడు చిట్నడుకు మహాలింగప్పకు ఘన సన్మానం

**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 24:** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తాలూకా టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు మాలింగప్పకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి మండల నాయకులతో కలిసి ఆయనకు ఘనంగా సన్మానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, తాలూకా బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, సింగల్ విండో డైరెక్టర్ దాదు, తాలూకా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మద్దనకుంట రఘు, వలస పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మహాలింగప్ప మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చినందుకు పార్టీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని పార్టీకి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పార్టీని గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు.

## మండల వ్యాప్తంగా,రైతన్న మీకోసం వారోత్సవాలు..

### మండల వ్యవసాయ అధికారి శుభకర్..



**కూడేరు మేజర్ న్యూస్:-** ఎన్డీఏ కూటిమి రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు కూడేరు మండలం వ్యాప్తంగా పలు గ్రామాలలో రైతన్న మీకోసం వారోత్సవాలు సోమవారం 24 నుండి 29వరకునిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శుభకర్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు గ్రామస్థాయిలో పాల్గొంటారని, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటిమి5, సూత్రాలను,పంచ సూత్రాలను,నీటి భద్రత, డిమాండు ఆధారిత పంటలు, అగ్రిటెక్ ,ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు పై రైతులకు వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పలు గ్రామాలు పర్యవేక్షించారు.

## బాలుర పాఠశాలలో మితిమీరుతున్న ఆకతాయిలు

**నార్పల మేజర్ న్యూస్:** స్థానిక బాలుర ప్రభుత్వ పాఠశాలలో ఆకతాయిల ఆగడాలు పెచ్చు మీరిపోయాయని ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు వాపోయారు. ఆదివారం రాత్రి సమయంలో ఎవరు లేని సమయాన్ని చూసి గుర్తుతెలియని ఆకతాయిలు పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే నీటి కొళాయిలను, పైపులలను, నీటి సంపును పగలగొట్టారని తెలిపారు. ఆకతాయిలు చేసిన విధ్వంసం గురించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని, పోలీసులు తగు విచారణ చేసి కాకతాయాలను నియంత్రణ చేస్తామని తెలిపారని ఉపాధ్యాయులు తెలిపారు. పది రోజుల క్రితమే బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఆకతాయిలు మద్యం సేవించి మద్యం బాటిల్లను క్రీడా మైదానంలోనే వదిలేసి వెళ్లారని విషయం సోషల్ మీడియాలో హల్చల్ చేయడం గమనార్హం. కేవలం పది రోజులలోపే ఆకతాయిలు మరొకసారి వారి ఆగడాలకు విద్యార్థులకు అవసరమయ్యే నీటి పైపులను, కొళాయిలను నాశనం చేయడం అత్యంత విచారకరమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## అగ్రకుల అహంకారంతో యువకుడిని చంపేశారు

### కుటుంబ సభ్యుల ఆవేదన

### మీడియాకు వివరాలను వెల్లడించిన బోయ వెంకటేశులు, బోయ వరలక్ష్మి



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 24:** అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలంలోని తీటకల్లు పంచాయతీ పరిధిలో ఉన్న యానకల్లు గ్రామానికి చెందిన బోయ ఆనంద్ అనే యువకుడిని కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన తొలిచేటి గోవిందు వారి కుటుంబ సభ్యులు హత్య చేసినట్లు ఆనంద్ కుటుంబ సభ్యులు తండ్రి వెంకటేశులు అతని సోదరి వరలక్ష్మి సోమవారం మీడియాకు వివరాలను వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి కళ్యాణదుర్గం సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద గడ్డి మందులు తాపి అతనిని హత్య చేశారని వారు తెలిపారు. పోస్టుమార్టం కూడా తప్పుదోవ పట్టించే విధంగా అతను బలవంతంగా తాను చేసే వ్యవసాయం ఇష్టం లేక ఆత్మహత్య చేసుకున్నట్లుగా చిత్రీకరించారని వారు ఆరోపించారు. గత రెండు రోజుల క్రితం అతను మృతి చెందాడని తెలిపారు. 2021 23 సంవత్సరాల మధ్యలో యానకల్లు గ్రామంలో బంధువుల ఇంటికి వస్తు వెళుతున్న గోవిందు కుమార్తె అభినయ మరియు బోయ ఆనంద్ మధ్య ప్రేమ వ్యవహారం కొనసాగిందని తెలిపారు. విషయం తెలుసుకున్న వారి కుటుంబ సభ్యులు ఆమెకు రెండేళ్ల క్రితం వివాహం చేశారన్నారు. ఆమె తన భర్తకు తాను ఆనంద్ అనే అతనిని ప్రేమించానని చెప్పడంతో ఆమె భర్త ఆమెకు విడాకులు ఇచ్చాడన్నారు. దీంతో వారిద్దరి మధ్య మరోసారి ప్రేమ చిగురించిందన్నారు. అభినయను అనేకసార్లు హెచ్చరించిన ఆమె తమ మాట వినడం లేదని వారు తీవ్ర కోపానికి గురై ఆనంద్ ను బెంగళూరు నుంచి రప్పించి పెట్రోల్ బంక్ సమీపంలో అతనికి బలవంతంగా గడ్డి మందు తాగించారని వారు తెలిపారు. దీంతో అతను చికిత్స పొందుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మృతి చెందినట్లుగా వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. దీంతో ఈ అంశానికి సంబంధించి ఆనంద్ మృతికి వారి కుటుంబ సభ్యుల ప్రధాన కారణమని ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో సోమవారం మరోసారి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ అంశానికి సంబంధించి బలవంతంగా తాగించారనే నిర్ధారణ అయినట్లుగా వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. అగ్రకుల అహంకారంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడినట్లుగా వారు తీవ్ర ఆవేదనతో వివరాలను వెల్లడించారు. బోయ ఆనంద్ కుటుంబానికి న్యాయం జరగాలంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఒక నిండు ప్రాణాన్ని పొట్టన పెట్టుకున్న అధికారులపై నాయకులపై చర్యలు తీసుకోండి



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గంలో ఏమి జరుగుతుందో ప్రజలకు అంతు పట్టడం లేదు, ప్రజలను కాపాడవలసిన రక్షకులే రాక్షసులై ప్రజల ప్రాణాలను తీస్తూ ఉంటే ఇక అడిగేది ఎవరు. సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంది.రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకుడికి సంబంధించి,కర్ణాటకలో జరిగినటువంటి ఆర్థిక లావాదేవీలకు సంబంధించి రాయదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నాయకుడి అండదండలతో కర్ణాటక ప్రాంత వాసులైన మనుషులను రాయదుర్గం పోలీస్ స్టేషన్ కు పిలిపించుకొని తిట్టి కొట్టి మానసికంగా శారీరకంగా వేధించి నరకం చూపించగా తట్టుకోలేక ఆత్మహత్య ప్రయత్నం చేసి బళ్లారి ఆసుపత్రిలో చేరిన విషయం మొత్తం మీడియా కోడై కూసింది కానీ ఆ ఘటనపై ఇంతవరకు సదరు అధికారుల పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పోలీసుల వేధింపులకు తాళ లేక ఆత్మహత్య ప్రయత్నం చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నటువంటి వ్యక్తి నిన్నటి రోజున చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది అయినప్పటికీ కూడా ఒక నిండు ప్రాణాన్ని పొట్టన పెట్టుకున్నటువంటి రాక్షస అధికారులపై ఇంతవరకు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదంటే దీనిని బట్టి ఈ ఘటనకు సంబంధించి పై అధికారులు కూడా తెలిసే జరిగిందా లేదా వారి ఆశీర్వాదంతోనే జరిగిందా అనే అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయి. నిజాయితీపరులైన ఉన్నతాధికారుల పైన కూడా ప్రజలు అనుమానించే పరిస్థితులు దాపురించాయి. ఇప్పటికైనా రాక్షసాధికారులపై వెంటనే చర్యలు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సింధనూరు నాగరాజు మీడియా ముఖంగా జిల్లా కలెక్టర్ గారిని మరియు జిల్లా ఎస్పీ గారిని కోరుతున్నాను అని లేనిపక్షంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో కేసు దాఖలు చేసి బాధితుల కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాడతామని ఆయన మీడియా ద్వారా తెలియజేసారు

## స్వర్ణ పంచాయత్ పోర్టల్ నందు ఇంటి పన్ను చెల్లించండి

**అగళి మేజర్ న్యూస్:** 2025-26 ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు ఇంటి యజమానులు ఆన్ లైన్ నందు ఇంటి పన్ను చెల్లించాల్సి ఉంటుందని ఎట్టి పరిస్థితిలోనూ ఆఫ్ లైన్ నందు ఇంటి పన్ను చెల్లింపు చేయకూడదని ఈఓఆర్డి పద్మ, పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్ లు తెలిపారు. గృహ యజమానులు దుకాణం నిర్వాహకులకు స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా బెనిఫిషర్ కి ఇంటి పన్ను చెల్లించుట కొరకు ఇప్పటికే డిమాండ్ నోటీస్ పంపించడం జరిగిందన్నారు. సచివాలయం వద్ద ఉన్న స్కానర్ ను స్కాన్ చేసి ఫోన్ పే ద్వారా ఇంటి పన్ను చెల్లిస్తే మీ మొబైల్ లోనే రసీదును డౌన్ లోడ్ చేసుకోవడానికి వీలు ఉంటుందని వారు తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఇంటి పన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ అందరూ సహకరించాల్సిందిగా వారు కోరారు.

## వైద్య విద్యను దూరం చేయాలని కూటమి ప్రభుత్వం కుట్ర

**పేదల గురించి ఆలోచించినా గొప్ప వ్యక్తి జగన్మోహన్ రెడ్డి**

**కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన ఎంపీటీసీ మహబూబ్ బీ**

**రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ నేతృత్వంలో కార్యక్రమం**



**అనంతపురం, మేజర్ న్యూస్ నవంబర్ 24:** ప్రజా ఉద్యమంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అత్యంత విజయవంతంగా సోమవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని రుద్రంపేట పంచాయితీలో ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీటీసీ మహబూబ్ బీ మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాలతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అత్యంత విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలలో ప్రత్యేకంగా విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ప్రభుత్వ వైద్య విద్యను పూర్తిగా పేదలకు దూరం చేయాలనే కుట్రతో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వ వైద్య విద్య ద్వారా పేదలకు వైద్య విద్యను చేరువ చేసేందుకు రాష్ట్రంలో ప్రత్యేకంగా 17 మెడికల్ కళాశాలలను ఏర్పాటుచేసి వాటి ద్వారా వైద్య విద్యను అందించాలని ఎంతో కృషి చేశారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పి పీ పి మోడల్ తో వైద్య విద్య పేదలకు దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో దారుణమని మండిపడ్డారు. ఈ విషయాన్ని గ్రహించిన ప్రజలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు. విశ్వశాంతి నగర్ నందు వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ మహబూబ్ బీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ప్రజా ఉద్యమముకార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు, వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి, అక్కులప్ప, షేక్ షా వలి, , వెంకట్రాముడు, షాషావలి, కాజా,అక్కమ్మ, జయమ్మ,, ఆరిఫా, సిమ్మి, పాల్గొన్నారు.